ప్రజాశక్తి
బుధవారం 12 నవంబర్ 2025 12 పేజీలు



గుంటూరు



పల్నాడు

రబీ సాగు మందగనం



పెదకాకాని మండలం తక్కళ్లపాడులో సాగైన మినుము (ఫైల్)

ఖరీఫ్‌లో పంటలు వేయని రైతుల్లోనూ నిరాసక్తత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వర్షాలు ఆశాజనకంగా ఉన్నా గుంటూరు, పల్నాడు జిల్లాలో రైతులు ఈ ఏడాది రబీ సాగు ఇంకా పూర్తి స్థాయిలో సన్నద్ధం కాలేదు. పల్నాడు జిల్లాలో ఖరీఫ్‌లో ఏ పంటలు సాగు చేయని భూమి దాదాపు లక్షన్నర ఎకరాలుండగా రబీలో కూడా సాగుపై రైతులు ఆసక్తి చూపడం లేదు. గుంటూరు జిల్లాలో కొన్ని గ్రామాల్లో స్వల్ప స్థాయిలోనే పైర్లు సాగు చేశారు. రెండు జిల్లాల పరిధిలో నిర్ధేశిత సాగు విస్తీర్ణంలో ఐదు శాతం కూడా సాగవ్వలేదు.

గుంటూరు జిల్లాలో 1.75 లక్షల ఎకరాల్లో రబీ సాగు జరుగుతుందని అంచనా వేశారు. పల్నాడు జిల్లాలో 1.53 లక్షల ఎకరాల్లో సాగుకు అవకాశం ఉన్నట్టు గుర్తించారు. కానీ ఇప్పటి వరకు గుంటూరు జిల్లాలో 500 ఎకరాల్లోనే పైర్లు వేశారు. రబీలో 80 ఎకరాల్లో వరి, 10 ఎకరాల్లో పెసర, 360 ఎకరాల్లో మినుము, 45 ఎకరాల్లో కంది సాగైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే ఖరీఫ్‌లో సాగు చేసిన వరి కోతలు ప్రారంభమైన తర్వాతే రబీ సాగు ముమ్మరం అవుతుందని అధికారులు చెబుతున్నారు. వరి సాగు చేసిన ప్రాంతంలో కోతలు జరిగిన తరువాత రెండో పంటగా రబీ కింద జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, శనగ పంటలను సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. పత్తి, మిర్చి, ఇతర పంటలు వేసిన ప్రాంతంల్లో రెండో పంటగా ఇతర పంటలు వేయడం సాధ్యం కాదని కేవలం వరి సాగు చేసిన ప్రాంతాల్లోనే రబీ పంటల సాగు చేస్తారని చెబుతున్నారు. వరి కోతలకు ఇంకా నెల రోజుల సమయం ఉంది. డిసెంబరు రెండో వారం నుంచి జిల్లాలో వరి కోతలు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

ఖరీఫ్‌లో జిల్లాలో 1.42 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. వరి కోతలు పూర్తయిన వెంటనే వరి పనలను కుప్పలు వేసి వెంటనే రబీ కింద మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర, శనగ వేస్తారు. దీంతో రబీకి కొంత జాప్యం ఉంటుందంటున్నారు. పల్నాడు జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో 4.50 లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలు సాగు చేయాల్సి ఉండగా 3.60 లక్షల ఎకరాల్లో ఈఏడాది సాగు జరగింది. వ్యవసాయ పంటలకు సంబంధించి 90 వేల ఎకరాలు తక్కువగా సాగు జరిగింది. ఉద్యాన పంటలకు సంబంధించి గుంటూరు, పల్నాడు జిల్లాలో 1.65 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేయాల్సి ఉండగా లక్ష ఎకరాల్లోనే సాగు చేశారు. మరో 65 వేల ఎకరాలు ఖాళీగాఉంది. దీంతో ఖరీఫ్‌లో సాగవ్వని భూమి లక్షన్నర ఎకరాలున్నా రబీ ప్రారంభ దశలో ఇంకా పైర్లు వేయలేదు. వర్షాలు సమృద్ధిగా కురిసి కాల్వలకు పుష్కలంగా నీరు రావడం వల్ల నిర్ధేశిత విస్తీర్ణంలో ఖరీఫ్ సాగు జరగలేదు. ఈ నేపథ్యంలో రబీ సాగు ఊపందుకుంటుందని ఆశించినా ఇంకా ఆ దిశగా రైతులు అడుగులు వేయడం లేదు. ప్రధానంగా ప్రకృతి వైపరిత్యాలతో పాటు పెరిగిన పెట్టుబడులతో రైతులు సాగుపై నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు. దీంతో పల్నాడులో రబీలో రైతులు వేగంగా సాగుకు ఉద్యుక్తులు కావడంలేదు.

జలంతోనే సాంస్కృతిక వికాసం



మొక్కలు నాటుతున్న కేంద్ర మంత్రులు

- దేశానికి ఆదర్శంగా వెంగళాయపాలెం చెరువు
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వెంగళాయపాలెంలో నిర్మించిన చెరువును ఆదర్శంగా తీసుకుని దేశ వ్యాప్తంగా చెరువులను అభివృద్ధి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం రూ.1.20 కోట్లతో నిర్మించిన 21 ఎకరాల చెరువును కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం ప్రారంభించారు. చెరువు వద్ద నక్షత్ర వనంలో మొక్కలను నాటారు. వాకింగ్ ట్రాక్ పై నడిచి పరిశీలించారు. పునరుద్ధరించిన బావిని, చిన్నారులకు ఏర్పాటు చేసిన పార్కు, వ్యాయామానికి ఏర్పాటు చేసిన పార్కును, ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారమన్నారు. వెంగళాయపాలెంలో పురాతన చెరువును పునరుద్ధరించారని, కొండవాగు నీటి ప్రవాహం ఈ చెరువుకు ప్రధాన నీటి వనరని చెప్పారు. జల సంరక్షణ కార్యక్రమాలు వలన భూగర్భ జలాలు పెరగడమే కాకుండా మట్టి సారవంతంగా మారుతుందన్నారు. భూగర్భ జలాలు ఉపరితల నీరు ఎక్కువ అవుతుందని, జల సంరక్షణ కార్యక్రమాలతో సుస్థిర ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందని అన్నారు. బహుళార్ధ ప్రయోజనకారిగా ఇటువంటి చెరువు నమూనాలు ఉపయోగపడతాయని తెలిపారు. వాటర్ షెడ్ పథకంపై అధ్యయనం చేస్తున్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులు మంత్రులతోపాటు వెంగళాయపాలెం చెరువును పరిశీలించారు.

అనంతరం నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూలులో నిర్వహించిన వాటర్ షెడ్ మహోత్సవ్ ప్రారంభ సభను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రారంభించారు. నీటి వనరులను అభివృద్ధి జరిగితే అందరూ మూడు పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. చిన్న సన్నకారు రైతుకు అభివద్ధికి ప్రభుత్వం మంచి చర్యలు ▶ 4లో



మాట్లాడుతున్న నాయకులు

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై 26న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశ వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమంలో రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వివిధ రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని పిఎల్ రావు భవన్‌లో రైతు, కార్మిక సంఘాల జిల్లా ఐక్య కార్యాచరణ సమావేశం మంగళవారం నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా నూతన వ్యవసాయ చట్టాలను తీసుకురావటంపై ఏడాదిపాటు ఢిల్లీలో చారిత్రాత్మక పోరాటం చేసి, చట్టాలను తిప్పికొట్టిన సంగతిని గుర్తు చేశారు. అయితే నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డిదారిలో కొత్త చట్టాలతో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయటానికి యత్నిసోందని అన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తెచ్చారని, పనిదినాలను 8 గంటల నుండి 13 గంటలకు పెంచారని, మహిళలతో కూడా రాత్రిపూట పని వేళలు ఉండే విధంగా చట్టాల్లో మార్పులు చేశారని విమర్శించారు. చట్టాల్లో మార్పుల ద్వారా కార్మికుల సంక్షేమాన్ని పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతున్నారన్నారు. పాడిపరిశ్రమ, మత్స్య పరిశ్రమను, వ్యవసాయాన్ని దెబ్బతీసే విధంగా విదేశాల నుండి వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తులను దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ విధానాలను అందరూ వ్యతిరేకించాలని, ▶ 4లో

ఒఆర్ఆర్ కోసం ఏడు గ్రామాల్లో భూములు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 7 రెవెన్యూ గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు (ఒఆర్ఆర్) కింద భూములు తీసుకోనున్నట్లు తహశీల్దార్ ధనలక్ష్మి మంగళవారం తెలిపారు. ముసాపురంలో 21.54 ఎకరాలు, పాటిబండ్లలో 177.53 ఎకరాలు, జలాల్పురంలో 112.66 ఎకరాలు, ఖమ్మంపాడులో 38 ఎకరాలు, తాళ్లూరులో 58.53 ఎకరాలు, లింగంగుంట్లలో 47 సెంట్లు, బలుసుపాడులో 150.31 ఎకరాలు తీసుకొనున్నట్లు తెలిపారు.



ఢిల్లీలో బాంబు పేలుడు నేపథ్యంలో నాగార్జున సాగర్ అంతర్ రాష్ట్ర సరిహద్దులో మాచర్ల రూరల్ సిఐ షేక్ నఫీజ్‌బాషా, విజయపురిసౌత్ ఎస్ఐ అశోక్ మంగళవారం వాహనాల తనిఖీ చేశారు. అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్ పరిధిలో డ్రోన్ కెమెరాతో పరిశీలించారు.
ప్రజాశక్తి - విజయపురిసౌత్



సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ఓట్ల దొంగతనం కోసం రాష్ట్రానికీ వస్తారు..

- ఆ మూడు పార్టీల జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే
- అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో సమసమాజం కోసం సిపిఎం పోరాటం
- వార్షికోత్సవ సభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రష్యాలో విప్లవం సమసమాజాన్ని స్థాపించిందని, భవిష్యత్ సోషలిజానిదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. అక్టోబర్ మహా విప్లవం వార్షికోత్సవ సభ స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. బాబూరావు మాట్లాడుతూ సోవియట్ యూనియన్ స్ఫూర్తితోనే క్యూబా, వియత్నం, ఉత్తర కొరియా, చైనా, తూర్పు యూరప్ దేశాలైన 16 దేశాల్లో కార్మిక వర్గ పోరాటాలు విజయవంతమై సోషలిజం బాటలో పయనించాయని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలను చైనా తిప్పికొట్టి అభివృద్ధిలో శరవేగంగా ముందుకెళ్తోందని, మన ప్రధాని మోడీ మాత్రం ట్రంప్ ఆంక్షలకు ▶ 4లో



చేజర్లలో సమస్యలపై సిపిఎం వినతి

ప్రజాశక్తి - నకరికల్లు

చేజర్ల గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, సైడ్ కాల్వలు పూడికతీయాలని కోరారు. కోతులు, వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉందన్నారు. భారీ స్థాయిలో మట్టి టిప్పర్లు తిరుగుతుండడంతో రోడ్లు పాడవుతున్నాయని చెప్పారు. వీటిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇ.లక్ష్మారెడ్డి, అప్పిరెడ్డి, సిహెచ్.వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి - అమరావతి

విశాఖలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదానికి ఉద్యోగులు, కార్మికులు, చిరు వ్యాపారస్తులు సహకరించాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు బి.సూరిబాబు కోరారు. ఈ మేరకు అమరావతిలో మంగళవారం ప్రచారం చేశారు. వివిధ రంగాల ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ 1974లో ఆవిర్భవించిన సిఐటియు కార్మిక, ఉద్యోగుల సమస్యలపై పోరాడుతోందని, పెట్టుబడిదారులకు అనుకూలంగా ప్రభుత్వాలు అమలు చేసే విధానాలను తిప్పికొట్టేందుకు ఐక్య పోరాటాలు చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ రంగ పరిరక్షణకు పాటుపడుతోందని, ఇందులో భాగంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయనీయకుండా నాలుగేళ్ల నుండి ఉద్యోగ, కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటానికి దన్నుగా నిలిచిందని తెలిపారు. ఈ క్రమంలో భవిష్యత్ కర్తవ్యాల రూపకల్పన కోసం జరిగే మహాసభలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డి.మోదీన్‌వలి, వెంకటేశ్వరరాజు, కె.కోటేశ్వరరావు ఎస్‌కె.రఫీ, ఎస్.రాజకుమార్ పాల్గొన్నారు.

నేడు గృహ అనుమతి పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా మొదటి విడతగా మున్సిపాల్టీ పరిధిలోని 160 మంది లబ్ధిదారులకు గృహ అనుమతి పత్రాలు పంపిణీ చేపడుతున్నట్లు మండల గృహనిర్మాణ శాఖ ఎఇ ఎస్.మరియదాసు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ద్వారా పత్రాల పంపిణీ ఉంటుందని చెప్పారు. కార్యక్రమ నిర్వహణపై మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్, కమిషనర్ వేణుబాబుతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు.



కూరగాయల ధరల మోత..

కూరగాయ రకం	గతంలో	ప్రస్తుతం (కిలోల్లో)
వంకాయ	30	60
బెండ	20	60
టమోట	10	40
పచ్చిమిర్చి	40	80
మిరకాయ	50	100
దొండ	25	40
చిక్కుడు	40	100
బీట్‌రూట్	40	100
కాకరకాయ	40	100
బంగాళదుంప	25	40

వీటితోపాటు గోంగూర, తోటకూర, కొత్తిమీర, పుదీన, పొన్నగంటి ఆకు ధరలూ గతం కంటే రూ.5 నుండి 15 వరకూ అదనంగా పెరిగాయి.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ధరలు బాగానే ఉన్నాయి.. కాస్తంత మిగులే ఉంటుంది.. అని కూరగాయలు సాగుచేసిన రైతులు భావిస్తున్న తరుణంలో మొంథా తుపాను అంతా తుడిచేసింది. మండల పరిధిలో మురికిపూడి, కావూరు, కోమటినేనివారిపాలెం, వేలూరు తదితర గ్రామాల్లో వందల ఎకరాల్లో బెండ, వంగ, గుమ్మడి, కాకర, మునగ, చిక్కుడు, బీర, గోంగూర, తోటకూర పంటలను సాగు చేశారు. తుపాను వల్ల ఈ పొలాలన్నింటిలో నీరు నిలిచి పంట పాడైంది. గతంలో మండలానికి సరిపడా కూరగాయలు ఇక్కడే పండేవి ప్రస్తుతం మార్టూరు, మేదరమెట్ల, ప్రకాశం జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోవాల్సి క్రమంలోనే బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలూ పెరిగాయి. 15-20 రోజుల క్రితం వరకు ధరలు కాస్తంత ఫర్వాలేదనిపించినా ప్రస్తుతం ఏ కూరగాయ ధరా సామాన్యులకు అందుబాటులో లేకుండా రూ.వందకు దగ్గరవుతోంది.

తుపానుకు ముందు రూ.100కు నాలుగైదు రోజులకు సరిపడా కూరగాయలు వచ్చినా ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వినియోగదార్లు చెబుతున్నారు. కొన్ని ఆకుకూరలైతే అసలు దొరకడం లేదు. ప్రస్తుతం గృహ ప్రవేశాలు, ఇతర శుభకార్యాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సందర్భంలో ఎక్కువ మొత్తంలో అవసరమైన కూరగాయలు, ఆకు కూరలు కొనాలంటే ఆర్థికంగా అధిక భారమవుతోంది. కార్తీక మాసం కావడంతో మాంసం వినియోగానికీ వీల్లేని వారు తప్పనిసరై కూరగాయలే కొనాల్సి రావడంతో నిట్టూరుస్తున్నారు. మరోవైపు వంటనూనెలు, ఇతర సరుకుల ధరలూ పెరిగి పేదలు, రోజువారీ కూలి పనులు చేసుకునేవారు వాటిని కొనలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు కలుగజేసుకుని ధరలను నియంత్రించాలని, పండించే రైతులకు, కొనుగోలు చేసే వినియోగదార్లకు ఆర్థిక భారం, నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇండస్ట్రియల్ పార్కుకు సిఎం వర్చువల్ శంకుస్థాపన



శిలా ఫలకం వద్ద ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి నకరికల్లు

మండలంలోని బాలాజీ నగర్ తండా వద్ద ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాక్చర్స్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) ఆధ్వర్యంలో మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఇండస్ట్రియల్ (ఎంఎస్‌ఎంఇ) పార్కు ఏర్పాటును సిఎం చంద్రబాబు మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదని, ఇక్కడున్న పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెట్టుబడులను ఆకర్షిస్తోందని, పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తోందని అన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. అందులో భాగంగా తండా వద్ద 27 ఎకరాల్లో 9 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.అనురాధ, టిడిపి నాయకులు ఎన్.సౌరయ్య, న్యాయవాది షేక్ అలీబాషా, సర్పంచ్ మోషే, ఆర్టీవో రమాకాంత్‌రెడ్డి, తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఒ కాశయ్య, ఎపిఐఐసి ఏఈలు ఎం.సుధీర్, జి.అనూష పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలలో మాస్టారైన ఎమ్మెల్యే



విగ్రహాన్ని బహూకరిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-నాదెండ్ల

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తాను చదువుకున్న సాతులూరులోని శ్రీ గుంటూరు వెంకటప్పయ్య పంచాయతీ సమితి హిందూ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు. పాఠశాలకు సరస్వతి దేవి విగ్రహాన్ని బహూకరించి హెచ్‌ఎంను సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్య అనేది కేవలం పుస్తకాలు చదవటం మాత్రమే కాదని అది సరదాగా, ఆసక్తికరంగా కూడా ఉండాలని అన్నారు. చిన్న తనంలో తనకు పాఠాలు బోధించిన గురువులను, స్నేహితులను అక్కడ చదివిన రోజుల్లో జ్ఞాపకాలను నెమరు వేసుకుని విద్యార్థులతో సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్‌ను రూపుమాపితేనే పారిశ్రామికాభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - దుర్గి

పల్నాడులో ఫ్యాక్షన్‌ను రూపుమాపితేనే పారిశ్రామికంగా అభివృద్ధవుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలం ధర్మవరంలో శ్రీ హరిహర బాల నాగేంద్ర స్వామి తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగు బలప్రదర్శనను మంగళవారం ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణ నెలకొల్పిన నాడే అభివృద్ధి సాధ్యపడుతుందని, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ అనునిత్యం మాచర్ల నియోజకవర్గ అభివృద్ధిని కోరుకుంటూ నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో తాగు, సాగు నీటి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కా రమేష్, నాయకులు ఎం.భిక్షం, జానకిరామయ్య, జి.శ్రీనివాస్ యాదవ్, పి.హరి, జె.అక్కిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



లక్ష్మి నరసమ్మ కుటుంబానికి జీవీ పరామర్శ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని భద్రుపాలెం గ్రామానికి చెందిన విద్యార్థిని గండికోట లక్ష్మీనరసమ్మ సోమవారం ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతురాలి కుటుంబాన్ని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మంగళవారం పరామర్శించారు. లక్ష్మీ నరసమ్మ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఆయనవెంట అంగలూరు సొసైటీ అధ్యక్షులు తిరుమలశెట్టి బాలయ్య, టిడిపి నాయకులు అయినాల కోటేశ్వరరావు, పిండి వెంకటేశ్వర్లు, నీలయ్య ఉన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు తమ కళాశాల విద్యార్థి కాసా శ్రీనివాసరావు ఎంపికైనట్లు వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ నెల 8, 9,10 తేదీల్లో విజయనగరం జిల్లాలోని విజ్జి స్టేడియంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపడం ద్వారా శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైనట్లు చెప్పారు. వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు సత్కరించారు. కళాశాల డైరెక్టర్లు కట్టు రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పివి అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు అభినందించారు.



విద్యార్థి కాసా శ్రీనివాసరావును సత్కరిస్తున్న యాజమాన్యం

మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 11/2022 IN O.S. No. 617/2019

బిట్వీన్ :

కుల శేఖర్ రెడ్డి .... డిహెచ్ఆర్

మరియు

సత్తు శ్రీనివాసరావు .... జెడిఆర్

టు :

సత్తు శ్రీనివాసరావు, తండ్రి అంకమ్మరావు, హిందూ, 37 సం॥ వయస్సు, వృత్తి: కూలి, నివాసం. డోర్ నెం 221, ఫిరోజ్ మందిర్, సత్తెనపల్లి టౌన్ & మండలం, పల్నాడు జిల్లా. సత్తెనపల్లి డి.యం.సి.

పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్ను బకాయి చెల్లింపు కొరకు ఇ.పి. దాఖలు చేసియున్నారు. ఇ.పిలో మీరు జెడిఆర్ అయివున్నారు. మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపిననూ మీరు ముట్టనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయడమైనది. పై నెంబరు ఇ.పి. పిటీషన్ వాయిదా ది. 01-12-2025 న అయివున్నది. కావున పై తెలిపిన తేదీన మీరు పై కోర్టుకు వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు మీరు స్వయముగా లేక ప్లీడరుగారి ద్వారా పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదరు.

కోర్టు వారి ఆర్డర్ తో

వాయిదా తేది: 01-12-2025.

సం/- ఉడుముల విద్యాసాగర్ రెడ్డి
డిహెచ్ఎర్ తరపు న్యాయవాది, సత్తెనపల్లి.
సెల్ నెం. 9177738739

IN THE COURT OF THE VI ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.No.171/2024 AND I.A.No.157/2024

Between:

Gowhar Jahan.. Plaintiff (Petitioner)

And

Abdul Rafi& Another ...Defendants(Respondents)

To:

D-1(R-1): A bdul Rafi, S/o Abdul Salam, R/o. 18-19-89, Bara Imampanja, Ponnur Road, Guntur.

D-2(R-2): Muttavarapu Madan Mohan, S/o. Seeta Ramaiah, R/o. Flat No 402, Hari priya Residency, 3rd lane, Krishna Nagar, Guntur.

పై నెంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులు మరియు ఐ.ఎ.నెం.157/2024 పిటీషనులో రెస్పాండెంట్స్ అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు/ నోటీసులు పంపించినను ముట్టనందున మీకు సమన్లు/నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.03-12-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:03-12-2025

యం.ఎ.షరీఫ్,
వాది/ పిటీషనరు తరపు అడ్వకేట్,
రైలు పేట, గుంటూరు,
సెల్:93941 52228

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.20/2025

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant

Vs.

Ms.P.Vijaya Kalyani & Others...Opponents

3. Sangapati Narendra Dev, S/O. S.Satya Narayana, Aged About 49 Years, Lascar O/O.Asistant Engineer Channel Section, Vijayawada, N.T.R Dist, Residing D.No: 4-76/1, Golivati Thota, Sivalayam, Nowlur (PO), Mangalagiri (MD), Guntur Dist.

4. Addanki Srinivasa Satya Narasimha Bhaskar, S/O. A.RaghuNadha Rao, Aged About 54 Years, Working as Office Sub-Ordinate, O/O. Superintendent of Engineer (R & B) Circle Office, Guntur, Guntur Dist, Residing D.No: 12-7-94, 2nd Lane, Ganeswara rao Veedhi, Kothapet, Guntur.

Please take notice that the above dispute is filed againstOpp. No.3,4 of you and others for recovery of Rs. 3,01,400/- (Rupees Three Lakhs One Thousand Four Hundread Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (Senior Division) TENALI
E.A No.230/2025 IN E.P. No.34/2025
BETWEEN:

Konduru Suresh _Petitioner/D.Hr

AND

Dr.Chunduru Ramana Murthy ...Respondent/J.D.R

NOTICE

Please take notice that the above EA.No.230/2025 is filed by the Petitioner-Decree Holder for issue of Sale Notice in EP.No.34/2025 passed by the Hon□ble Principal Senior Civil Judge, Tenali was pleased to order for paper publication of this Sale Notice for your appearance in the above E.A.No.230/2025 and the matter was posted to 28-11-2025 at 10.30 A.M. Therefore, you are hereby called upon to appear before the Hon%□%ble Court in person or througn your counsel or other-wise the matter will be adjudicated in due process of law.

Dt:11-11-2025 **N. SRINIVASA RAO, Advocate, TENALI. Mobile: 9490113891.**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.64/2024

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ...Disputant

Vs.

Ms.J.Udaya Bhanu & Others...Opponents

5) Jonnalagadda Aneela D/o J.Udaya Bhanu, aged 43 years, English Teacher, ST Ignatus High School, Arundalpet, Guntur. Residing D.No.4-16-73/1, Postal Colony, 3rd Lane, Guntur.

Please take notice that the above dispute is filed againstOpp. No. 5 of you and others for recovery of Rs. 2,50,420/-(Rupees Two Lakhs Fifty Thousand Four Hundread Twenty Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.19/2025

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant

Vs.

Ms.P. Vijaya Kalyani & Others..Opponents

4. Epuri Koteswara Rao, S/O.E. PedaNagaiah, Aged About 54 Years, Working as School Assistant, (PE), Z P H School, Penumuli (PO), Duggirala (MD), Guntur Dist, Residing D.No: 4-119, S.C Colony, Krishnayapalem (PO), Mangalagiri (MD), Guntur Dist.

Please take notice that the above dispute is filed againstOpp.No.4 of you and others for recovery of Rs. 7,01,361/- (Rupees Seven Lakhs One Thousand Three Hundread Sixty One Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా గుంటూరు కాపురస్తులు కంచేటి శివన్నారయణ ఉరఫ్ శివప్రసాద్ తండ్రి సుబ్బారావు కు చెందిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి.సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామ రెవిన్యూ లో ఉన్న య.3.74 సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించి సత్తెనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ అయిన దస్తావేజు నెంబంర్ 1470/1974 పోయినవి. నవంబర్ 2వతేదీన నందిగామ నుండి ద్విచక్ర వాహనం పై సత్తెనపల్లి వస్తుండగా మార్గమధ్యం లో పోయినవి.ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
కంచేటి శివన్నారయణ ఉరఫ్ శివప్రసాద్,
తండ్రి సుబ్బారావు, గుంటూరు
సెల్ నెం. 8008426122

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.63/2024

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman.....Disputant

Vs.

Mr.M.Bala Suresh & Others ...Opponents

4) Kadoori Suresh Babu S/o K.Sreenivasa Raju, aged 52 years, working as Office Superintendent, CID, AP Police HQRS, Mangalagiri Po & M, Guntur dt. Residing Flat No.101, KVR Heights, 1st Lane, Vigneswara Nagar, Near Inner ring road, Guntur.

Please take notice that the above dispute is filed against Opp.No.7.4 of you and others for recovery of Rs. 13,89,541/- (Rupees Thirteen Lakhs Eighty Nine Thousand Five Hundread Forty One Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.66/2024

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant

Vs.

Mr.CH.Ashok & Others ....Opponents

1) Chennupalli Ashok S/o Ch.Subba Narayana, aged 34 years, Boncer, Narasaraopet Eng. College, Yallamanda (P), Narasaraopet. Residing d.no 2-2-80, Rangavariveedhi, Narasaraopet.

3) Paruchuri Kiran S/o P.Nageswara Rao, aged 29 years, Chairman, Municipal Office, Narasaraopet. Residing D.No. 12-22-12, Kambampalem, Narasaraopet.

4) Shaik Jani S/o Sk.Rahamthulla, aged 36 years, Sr.Administator, Wipro Technologies, Sarjapura Road, Bangalore. Flat No.101, Gorantla Residenty, Opp. ST Joseph School, Narasaraopet.

5) Chennupalli Sairupa W/o Ch.Ashok, aged 29 years, residing D.No.2-2-80, Rangavari Veedhi, Narasaroept.

Please take notice that the above dispute is filed againstOpp.No.1,3,4,5 of you and others for recovery of Rs. 3,39,543/- (Rupees Three Lakhs Thirty Nine Thousand Five Hundread Forty Three Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasarao pet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.70/2024

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant

Vs.

Mr.CH.Ashok & Others ... Opponents

1) Chennupalli Ashok S/o Ch.Subba Narayana, aged 34 years, Bouncer, Narasaraopet Engg. College, Yallamanda Po, Narasarapet. Residing D.No.2-2-80, Rangavaristreet, Narasaraopet.

3) Ravvarapu Naveen Kumar S/o R.Chandrasekhar, aged 35 years, Sr.Project Engineer, Wipro ltd., Sy.N.64, Hitech city, Madhapur, Hyderabad. Residing D.No.16-2-69/2, Nayab Bazar, Narasaraopet Po & M, Guntur, Palanadu dt.

4) Shaik Jani S/o Sk. Rahamathulla, aged 36 years, Teachnical Lead, Information Computer Solutions, Cyber Towers, Madhapur, Hyderabad. Residing Flat No.101, Gorantla Residency. Prakash Nagar, Narasaraopet.

5) Ch.Sai Rupa W/o Ch.Ashok, aged 29 years, Residing D.No.2-2-80, Rangavaristreet, Narasaraopet.

Please take notice that the above dispute is filed againstOpp.No.1,3,4,5 of you and others for recovery of Rs. 3,37,050/- (Rupees Three Lakhs Thirty Seven Thousand and Fifty Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.17/2025

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ....Disputant

Vs.

Mr.M.Prabhu Das & Others ...Opponents

1) Manduru Prabhudas S/o M.Narasaiah, aged 52 years, working as LIC Agent, Residing D.No.4-357, Maruthi Nagar, Navuluru (Po), Mangalagiri (M), Guntur dt.

2) Pula Yesobu S/o P. Venkateswarlu, aged 42 years, Prop. Of Amma Car & Scooty Driving School, Auto Nagar, 1" Line, Mangaligiri, Guntur dist. Residing d.no.4-277, Navuluru Po, Mangalagiri M, Guntur dt.

3) Rudru.Srinivasa Rao S/o R.Bheemeswara Rao, aged 50 years, M/s Sridevi Artificial Limbus, Navvulur Po, Mangalagiri M, Guntur dt. Residing d.no.1-118, Near Sivalayam Temple, Navuluru Po, Mangalagiri Mandal, Guntur dt.

5) Manduru Amani w/o M.Prabhudasu, aged 50 years, Residing D.No.4-357, Maruthi Nagar, Navuluru (Po), Mangalagiri (M), Guntur dt.

Please take notice that the above dispute is filed againstOpp. No.1,2,3,5 of you and others for recovery of Rs. 3,34,491/- (Rupees Three Lakhs Thirty Four Thousand Four Hundread Ninty One Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.21/2025

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant

Vs.

Ms.P.Vijaya Kalyani & Others...Opponents

2. EpuriKoteswara Rao, S/O. E.PedaNagaiah, aged about 54 Years, Working as School Assistant(PE), Z.P.H School, Penumuli (PO), Duggirala(MD), Guntur Dist, Residing D.No: 4-119, S.C Colony, Krishnayapalem (PO), Mangalagiri(MD), Guntur Dist.

3. Tadepalli Venkateswarlu, S/O T.Seethaiah, aged about 53 Years, Working as Senior Auditor, O/O.Assistant Audit(PA), State Audit Office Muncipal Corporation, Vijayawada-1 Town, N.T.R Dist, Residing D.No: 34-3-26/1, Yalamandaiah Street, Kasturibaipet, Vijayawada.

Please take notice that the above dispute is filed againstOpp. No.2,3 of you and others for recovery of Rs. 10,64,992/-(Rupees Ten Lakhs Sixty Four Thousand Nine Hundread Ninty Two Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.22/2025

Between:

M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ...Disputant

Vs.

Mr.P.Anil Babu & Others.... Opponents

1. Pothugunti Anil Babu, S/o P Subrahmanyam, Aged About 33Years, Working as Business Development Manager, D2C Insurance Broking PVT. LTD, Hyderabad, Residing D.No:26-116, Subbaiah Thota, Chilakaluripet(PO&MD), Palanadu Dist.

2. Chintapalli Chaitanya, S/o. CH Chandra Sekhara Rao, Aged About 57 Years, Working as Senior Assistant, O/O. D.A.O.Lingamguntla, Narasaraopet (PO&MD), Palnadu Dist, Residing D.No:13-1-310, Junior College Campus, Narasaraopet (PO&MD), Palnadu Dist.

4. Dakkumadugula Balaiah,S/O.D Venkaiah, Aged Abou 48 Years, Working as Junior assistant, O/O. D.A.O.Lingamguntla, Narasaraopet (PO&MD), Palnadu Dist, Residing D.No: 11-29-14/1, Old Check Post line, Rami reddypet, Narasaraopet, Palnadu Dist.

5. Pothugunti Padmavathi, W/O. P Subrahmanyam, Aged About 55 Years, Residing D.No:26-116, Subbaiahthota, Chilakaluripet(PO&MD), Guntur Dist.

Please take notice that the above dispute is filed againstOpp.No.1,2,4,5 of you and others for recovery of Rs. 16,67,745/- (Rupees Sixteen Lakhs Sixty Seven Thousand Seven Hundread Fourty Five Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)



మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను నేటితరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని దేశ ఔన్నత్యాన్ని పెంచాలని ఇన్‌ఛార్జి వీసి ప్రొఫెసర్ గంగాధరరావు సూచించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని వర్సిటీలోని విద్యా విభాగంలో మంగళవారం జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు విభాగాధిపతి ప్రొఫెసర్ పి.బ్రహ్మాజీరావు అధ్యక్షత వహించారు. వీసీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ తో పాటు రచనా కమిటీలో అబుల్ కలాం ఉన్నారన్నారు. దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా ఎంతో విలువైన సేవలను చేశారన్నారు. నేడు పారిశ్రామిక వేత్తలు విద్యాలయాలకు ఎక్కువ నిధులు దాతత్తంగా ఇస్తున్నారని విద్యయొక్క గొప్పతనాన్ని గుర్తించి ఈ విధంగా దాతత్వం చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు విద్యావంతులైతే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. మౌలానా రచనలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం మాట్లాడుతూ విద్య పరమార్థాన్ని ప్రతీ ఒక్కరు గుర్తించాలన్నారు. నేటికి కనీస అవగాహన లేక చాలా మంది విద్యకు దూరమౌతున్నారన్నారు. తల్లిదండ్రులు కూడా ఇలానే ఉన్నారని వారిని ఎడ్యుకేట్ చేయాలన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని విద్యార్థులు కూడా తమవంతు సహకారం అందించాలని, మార్పులకు అనుగుణంగా ముందుకు సాగి మౌలానా ఆశయసాధనకు కృషి చేయాలని సూచించారు. సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ కె.వీరయ్య, ప్రొఫెసర్ యం.సురేష్ కుమార్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం వయోజన విద్య, ఒకేషనల్ విద్యకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయన తన హయాంలో విద్యకు కొన్ని స్వతంత్ర సంస్థలను ఏర్పాటుచేసి స్వయం ప్రతిపత్తి కల్పించడంవల్ల సిఎస్ ఆర్, యూజిసి, యూపిఎస్సి వచ్చాయని గుర్తు చేశారు. ఆచార్య బ్రహ్మాజీరావు 2025 యునెస్కో థీమ్ వివరించారు. తొలుత మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలేసి నివాలులు అర్పించారు. ఢిల్లీలో జరిగిన పేలుళ్ళకు మృతులకు సంతాపం తెలిపారు. అధ్యాపకులు డాక్టర్ యం.వసంతరావు వందన సమర్పణ చేశారు. రూసా కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.మురళీమోహన్, డిగ్రీ పరీక్షల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వి.కృష్ణారావు, విభాగం అధ్యాపకులు డాక్టర్ టి.సందీప్, డాక్టర్ శివరామిరెడ్డి, సైకాలాజి అధ్యాపకులు డాక్టర్ కె.కృష్ణ మోహన్, హెచ్ఆర్‌యం నుంచి డాక్టర్ కె.మధుబాబు, పొలిటికల్ సైన్స్ నుంచి డాక్టర్ బి.ఆశీరత్నం, డాక్టర్ శ్రీనివాసరావు, తెలుగు విభాగం నుంచి డాక్టర్ పి.వాసు, డాక్టర్ లలిత కుమారి, లైబ్రరీ విభాగం నుంచి శోభ, ఉర్దూ విభాగం నుంచి షేహాబాజ్, ఫౌజియా, షబ్బీర్ పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్ నిర్లక్ష్యం - కృష్ణానదిలోకి బూడిద

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

మైలవరం నియోజకవర్గంలో ప్రజలకు అందించే మంచినీళ్లు శుద్ధి చేసే పంపింగ్ స్కీమ్‌లో బూడిద చేరడంతో స్థానిక ప్రజలు అనేక రోగాలు వ్యాధులు బారినపడుతున్నారు. కృష్ణా నదిలో బూడిద కలవడంతో విజయవాడ పరిసర ప్రాంతాలు సైతం కాలుష్యం కానున్నాయి. వాయు కాలుష్యం, భూ కాలుష్యంతో సతమతమవుతున్నా స్థానిక ప్రజలకు విటిపిఎస్ నుండి వచ్చే బూడిద పదేపదే జల కాలుష్యాన్ని బహుమతిగా అందిస్తుంది.



జలంతోనే సాంస్కృతిక వికాసం

(మొదటి పేజీ తరువాయి)



చేపడుతోందని, పంట మార్పిడి విధానం పాటించేలా అవగాహన కల్పిస్తామని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం ద్వారా మిర్చి, మామిడి రైతులను ఆదుకున్నట్టు తెలిపారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికీ దేశంలో 25 శాతం భూములు పూర్తిగా వర్షంపై ఆధారపడి ఉన్నాయని, వీటి కోసం ప్రధాన మంత్రి వాటర్ షెడ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచించారని తెలిపారు. వెంగళాయపాలెం చెరువు వద్ద ఆహ్లాదకరంగా పార్కు, కమ్యూనిటీ హాలు రూపొందించామని తెలిపారు. కొబ్బరి మొక్కలు నాటామని, చేపలు, బాతులు పెంచి ఆదాయ వనరులు సమకూరుస్తామని తెలిపారు. దేశంలో 5 వేలు కంటే ఎక్కువ జనాభా కలిగిన 20 నుండి 25 వేల గ్రామాలున్నాయని, అటువంటి ప్రాంతాల్లో నీటి వనరులు పెంపుదలకు చర్యలు చేపట్టిడతామని, తద్వారా ఆరోగ్యం, ఆహ్లాదం కలుగుతుందని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నీటిని ఒడిసి పట్టుకోకపోతే అనేక రకాలుగా నష్టపోతామన్నారు. భూగర్భజలాలు పెంచుకోవాలని, భూసారాన్ని పరిరక్షించుకోవాలని, పంటలను సాగు చేసుకోవాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ దేశంలో తక్కువ ఫలసాయం ఇస్తున్న 50 లక్షల హెక్టార్ల భూమిని ఒకసారి నుండి ఎక్కువ సార్లు పంటలు వేసుకునే విధంగా మార్చామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యేలు బి.రామాంజనేయులు, జి.మాధవి, నసీర్ అహ్మద్, జెడ్‌పి చైర్‌పర్సన్ కె.హెనీక్రిస్టినా, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.శశిభూషణ్ కుమార్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పి.శ్రీనివాసులు, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.


సభకు హాజరైన సిపిఎం శ్రేణులు

ఓట్ల దొంగతనం కోసం రాష్ట్రానికీ వస్తారు..

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయి దేశాన్ని దివాలా తీస్తున్నారని విమర్శించారు. అమెరికాలో అత్యంత ధనవంతులున్న ఆ దేశ ఆర్థిక రాజధాని న్యూయార్క్ మేయర్‌గా సోషలిస్టుగా ప్రకటించుకున్న డెమోక్రాట్ పార్టీ నేత జోహ్రాన్ మమ్దాని విజయం గొప్ప పరిణామమన్నారు. ప్రపంచలో ఒకవైపు సామ్రాజ్యవాదం మరోవైపు సోషలిజం వ్యవస్థలు కొనసాగుతున్నాయని చెప్పారు. మనదేశం 1947లో స్వాతంత్ర్యం సాధించినా గొర్రెలను తినేవాడు పోయి బర్రెలు తినేవాడు వచ్చిన చందంగా నేటి పాలకుల పాలన ఉందని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో అసమానతలను పెంచి సంపదను మొత్తాన్ని అదాని, అంబానీలకు కట్టబెడుతున్నారని, దేశంలో పేదరికాన్ని, నిరుద్యోగాన్ని మరింత పెంచుతున్నారని విమర్శించారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు పతనమయ్యాయని, విశాఖ ఉక్కు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. పాలనలో విఫలమైన బిజెపి అధికారం కోసం కుట్రలు చేస్తోందని, బిహార్‌లో ఎస్ఐఆర్ పేరుతో పెద్ద ఎత్తున ఓట్లను తొలగించారని చెప్పారు. ఇదేపని మన రాష్ట్రంలోనూ చేస్తారని హెచ్చరించారు. మోడీ విధానాలను ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ బలపరుస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్మోహన్‌రెడ్డి జెండాలే వేరని, ఎజెండా మాత్రం ఒక్కటేనని ఎద్దేవ చేశారు. సిఎం చంద్రబాబు పేదరికం పారదోలడం కోసమంటూ పి4 పథకం తెచ్చినా పేదలను దత్తద తీసుకోవడానికి ధనికులెవరూ ముందుకు రాలేదని, దాదృత్వం ద్వారా పేదరికాన్ని నిర్మూలించలేమని అన్నారు. మరోవైపు కేంద్రం సహకరించక పోయినా పరిమితమైన అధికారాలతోనే కేరళలోని వామపక్ష ప్రభుత్వం నాలుగేళ్లలో 64 వేల మంది అతి దారిద్ర్యం నుండి బయటకు తెచ్చిందని తెలిపారు. సమసమాజం కోసం సిపిఎం పోరాడుతుందని ఉద్ఘాటించారు.

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కౌలు రైతులను, ఆశా వర్కర్లను, అంగన్వాడీలను, మున్సిపల్ వర్కర్లను అన్యాయం చేసిందని, న్యాయం చేస్తామంటూ హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమూ అదే చేస్తోందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. వ్యవస్థ మార్పు కోసం, కష్టజీవుల రాజ్యం కోసం సిపిఎం చేస్తున్న పోరాటాల్లో అన్ని రంగాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సభలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వర్‌రెడ్డి, ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయులు నాయక్, జి.రవిబాబు, పట్టణ, మండల కార్యదర్శులు డి.విమల, పి.మహేష్ పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై 26న నిరసన

(మొదటి పేజీ తరువాయి)న

ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్, రైతుకూలి సంఘం నాయకులు వి.నరసింహారావు, రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.రంగారెడ్డి, పి.శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, ఎఐఎఫ్‌టియు నాయకులు కె.రంగారావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.విటల్‌రెడ్డి, కె.జగన్నాథం, రైతుకూలీ సంఘం నాయకులు భాస్కరరావు, ఎఐవైఎఫ్ నాయకులు జె.చైతన్య పాల్గొన్నారు.



క్షేత్ర సందర్శనకు వర్సిటీ సోషియాలజి-సోషల్‌వర్క్ విద్యార్థుల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ వర్క్ విద్యార్థులు తమ విద్యా విధానంలో భాగంగా చిలకలూరిపేట ఎ.ఎం.జి ఇండియా ఇంటర్నేషనల్, శివశక్తి టెక్స్టైల్స్, ఎం.ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ గణపవరంను సందర్శించారు. విభాగాధిపతి ప్రొఫెసర్. ఎం.త్రిమూర్తిరావు ఆధ్వర్యంలో అతిధిధ్యాపకులు డాక్టర్ పి.రాజకుమార్, డాక్టర్ ఎస్.రాజశేఖర్ సమన్వయకర్తలు వ్యవహరించారు. ఎఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ వారు సంస్థ అభివృద్ధిని, సేవా కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. ఎఎంజి అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్ మెహంతి, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ సుకుమార్, సిబ్బంది విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. శివస్వాతి టెక్స్టైల్స్, ఎంఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ పరిశ్రమల్లోని కార్మికుల సమస్యలు వారి ఆరోగ్యము సంక్షేమము, వేతనాలు, వారికి అందించబడుతున్న సౌకర్యాలు గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ బాబురావు సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ ఎం.ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, డాక్టర్ రవీంద్రబాబు సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ శివస్వాతి టెక్స్టైల్స్ వీరిరువురికి విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తి రావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమానికి పరిశోధక విద్యార్థులు చరణ గుప్తా, రాజేష్, నాగేశ్వరరావు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



సిద్ధార్థలో సౌత్‌జోన్ అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ

సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ సంభరంలో భాగంగా మొఘల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న స్పోర్ట్ ఎ థాన్ కార్యక్రమం మంగళవారం పాఠశాల మైదానంలో వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ దొమ్మరాజు నరేంద్ర వర్మ విచ్చేశారు. గౌరవ అతిథులుగా సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ చనుమోలు కృష్ణారావు, గవర్నింగ్ బాడీ మెంబర్ శ్రీహరిరావు, కెసిపి సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ శశికళ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, సహకార భావం పెంపొందడానికి దోహదం చేస్తాయన్నారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు మార్చ్ పాస్ట్ చేయగా జిమ్నాస్టిక్స్ విద్యార్థులు చేసిన ఏరోబిక్స్ ప్రదర్శన అందరిని అలరించింది. ముఖ్య అతిథి పాఠశాల పతాకాన్ని ఎగురవేసి స్పోర్ట్ ఎ థాన్ ప్రారంభించారు. పోటీలలో 29 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా 100, 200, 400, 800 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హై జంప్, షార్ట్ పుట్ వంటి అంశాలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా టీడీపీ స్పోర్ట్స్ పర్సన్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.

పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి : సిఐటియు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. మంగళవారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో సిఐటియు తాడేపల్లి మండల రెండవ మహాసభ సిఐటియు మండల నాయకులు కంచర్ల సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో నేతాజీ మాట్లాడుతూ 100 సంవత్సరాలు పైగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కాలరాసిందన్నారు. కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి, కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. పని గంటలు పెంచుతూ, కార్మికులు సంఘటితం కాకుండా లేబర్ కోడ్ లు తీసుకురావటం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తూ, ఎనిమిది గంటల పని విధానాన్ని 13 గంటలు చేస్తూ చట్టాలు చేయడం దుర్మార్గమన్నారు. మహిళలను రాత్రిపూట కూడా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో తేటతెల్లమైందని అన్నారు. కనీస వేతనాలను గత 15 సంవత్సరాలుగా సవరణలు చేయకపోగా, ఆరు నెలలకు ఇచ్చే డి ఏ కూడా ధర లేమి పెరుగుదల లేదని సున్నా శాతం చేసిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యల పరిష్కరించక పోగా, మరింత బారాలు పెంచే విధంగా చట్టాలు చేశారన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఈ విపత్కర పరిస్థితులలో ఈనెల 23 ,24 తేదీలలో తాడేపల్లి లో సిఐటియు జిల్లా మహాసభలు జరగనున్నాయని అన్నారు. 23 వ తేదీ పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ నుండి కార్మికుల మహా ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ మహాసభ ప్రదర్శనలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, మహాసభలను జయప్రదం చేయాలని నేతాజీ పిలుపునిచ్చారు. అనంతరం తాడేపల్లి మండల సిఐటియు నూతన మండల కమిటీ ఏర్పడింది. సిఐటియు తాడేపల్లి మండల కన్వీనర్ గా పల్లె కష్ణ, కో కన్వీనర్ గా కోలాంటి శ్యామల ను కమిటీ ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు వేముల దుర్గారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రైతు నాయకులు అమ్మిశెట్టి రంగారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను, తాడేపల్లి మండల మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు చౌక్కా మరియ దాసు, మహిళా సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కొండపల్లి యశోద, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎస్ కే పున్న, సంకురు జోసఫ్, కాజా సుబ్రమణ్యం, డ్వాక్రా యానిమేటర్లు నల్లపు శివ పార్వతి, దేవినేని సరిత, అంగనవాడి కార్మికురాలు బి శశిరాణి, ఆశా వర్కర్లు కె భారతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ

23, 24 తేదీల్లో తాడేపల్లిలో సిఐటియు జిల్లా మహాసభ

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్



ప్రాతూరు రోడ్డు ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న వై నేతాజీ తదితరులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా , కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరుతూ ఈనెల 23, 24 తేదీలలో తాడేపల్లి పట్టణంలో జరుగు సిఐటియు గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద మంగళవారం రాత్రి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను సిఐటియు జిల్లా నాయకులు వై నేతాజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటార్ వాహన చట్టం వలన ఆటో కార్మికులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. అనుకోకుండా ప్రమాదం జరిగితే డ్రైవర్లకు కఠినమైన శిక్షలు పడే విధంగా చట్టాలను బిజెపి తీసుకువచ్చింది అన్నారు. ఇప్పటికీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని , రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం వలన ఆటో డ్రైవర్లకు సరైన ఉపాధి, బాడుగ లు లేకుండా పోయాయి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్‌కు వాహన మిత్ర పథకం కింద రూ.25వేలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. అన్ని వర్గాల కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిం చాలని కోరుతూ తాడేపల్లిలో జరుగు సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, సిఐటియు తాడేపల్లి మండల కన్వీనర్ పల్లె కృష్ణ, రైతు నాయకులు అమ్మిశెట్టి రంగారావు, ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి శేఖర్ బాబు, ఉపాధ్యక్షులు సిహెచ్ శివకష్ణ, ఆటో డ్రైవర్ యూనియన్ కార్యదర్శి కే మధు, ఆటో డ్రైవర్లు టి ప్రవీణ్, సంకూరు జోసెఫ్, పి శ్రీను, ఎస్ దాసు, పి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



సిపిఎం నాయకులు ఆదినారాయణకు నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నిడమర్రులోని మిక్స్ కాలనీలో పార్టీ అభివృద్ధికి సిపిఎం నాయకులు కొండ ఆదినారాయణ విశేష కృషి చేశారని, ఆయన ఆశయాలు సాధించడమే ఆయనకు అర్పించే నివాళి అని సిపిఎం నాయకులు కె ప్రకాషరావు తెలిపారు. మంగళవారం నిడమర్రులో మిక్స్ కాలనీలో నాయకులు ఆదినారాయణ సంస్మరణ సభ సందర్భంగా నివాళులర్పించి, జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ రెండో శాఖ కార్యదర్శి గైరుబోయిన నాగేశ్వరరావు, ఎం అంకమ్మరావు, కే వీరయ్య, కే నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాల్వల ఆధునీకరణ కోసం రైతుసంఘం డివిజన్ మహాసభ తీర్మానం

ప్రజాశక్తి - తెనాలి

కృష్ణా పశ్చిమడెల్టాలో పంట కాలువలు, మురుగు కాలువల ఆధునీకరణకు ఏపీ రైతు సంఘం డివిజన్ కమిటీ మహాసభ తీర్మానించింది. స్థానిక అయితానగర్ లోని నన్నపనేని సీతారామయ్య, సరస్వతి అమ్మగార్ల కళ్యాణ మండపంలో అధ్యక్షులు ముద్దన సాంబశివ అధ్యక్షతన జరిగిన మహాసభలో తీర్మానాల వివరాలను డివిజన్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. 2024 జనవరి 19 న దుగ్గిరాల శివ మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్ని బాధిత పసుపు రైతులకు మిగిలిన పరిహారం కూడా వెంటనే చెల్లించాలని, పాల రైతులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నూతన చట్టం తీసుకురావాలని మహాసభ డిమాండ్ చేసింది. మెంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పొలాలను ఎన్యుమరేట్ చేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరింది. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ముద్దన సాంబశివరావు ములకా శివ సాంబిరెడ్డి అధ్యక్ష కార్యదర్శులుగా తిరిగి ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. వేజెండ్ల తబిత, పసుపులేటి శివ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రెడ్రౌతు మహేశ్వరరావు సహాయ కార్యదర్శి ఉపాధ్యక్షులుగా 12 మంది తో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

పాడి రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలివ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20,000ఇవ్వాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పెనుమూలి, పెదకొండూరు గ్రామాలలో కౌలు రైతు సంఘం గ్రామ సభలు నిర్వహించారు. సభలకు పెనుమూలిలో నీలాంబరం పెద్ద కొండూరులో దాసరి విజయలక్ష్మి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. భుయజమానితో సంబంధం లేకుండా నూతన కౌలు చట్టాన్ని అమలు చేయాలని అన్నారు రాష్ట్రములో వ్యవసాయాన్ని 80శాతం కౌలు రైతులు సాగు చేస్తున్నారు వీరంతా ప్రైవేటు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నారన్నారు. రైతు సంఘాలు పోరాటం ఫలితంగా 2011లో కౌలు రైతు రక్షణ కోసం భూ అధీకృత కౌలు రైతుల చట్టం 2011లో తీసుకొచ్చిందని, ఈ చట్టంలోని నిబంధనల ప్రకారము యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా గ్రామ సభలను నిర్వహించి ప్రభుత్వమే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కులాలతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ ఇవ్వాలని కోరారు. ఈ సభలో పెనుమూలి, పెదకుండూరు అధ్యక్ష కార్యదర్శులుగా కే పుల్లయ్య ఏ బాబురావు ఎం జనార్ధన్ రావు ఎం వీరరాఘవయ్య కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ రూబేను వందనం ఎం సుబ్బారావు ఏ వెంకటేశ్వర్లు ఇవి సాంబయ్య పి దయాసాగరు తదితరులు పాల్గొన్నారు.







సమస్యలు వింటున్న విద్యుత్ అధికారులు

విద్యుత్ అదాలత్‌లో నాలుగు ఫిర్యాదులు

ప్రజాశక్తి - తెనాలి

కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం (సిజిఆర్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యుత్ ఈఈ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ అదాలత్ నిర్వహించారు. విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అదాలత్ లో సిజిఆర్ఎఫ్ చైర్మన్ యం విక్టర్ ఇమ్మానియేల్, విద్యుత్ ఎస్ ఈ సిహెచ్ రమేష్ పాల్గొని వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు. నలుగురు వినియోగదారులు లిఖితపూర్వకంగా సమస్యలు అధికారుల దష్టికి తెచ్చారు. రెండు ఫిర్యాదులను సిజిఆర్ఎఫ్ చైర్మన్ పరిష్కరించారు. బిల్ రివిజన్ చేసి రూ.88 వేల బాకీ నుంచి రూ.31 సరిచేసి, మిగిలిన మొత్తాన్ని విడతల వారీగా చెల్లించాల్సిందిగా ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో అంతరాయంపై కూడా వినియోగదారులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి రామిరెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

కే ఎల్ రావు కాలనీ గత 50 సంవత్సరాల నుండి పీడబ్ల్యుడి పోరంబోకు స్థలంలో నివాసయోగ్యానికి అననుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఇంటిఅద్దెలు చెల్లించుకోలేక, స్థలాలను బాగు చేసుకుని ఇల్లు నిర్మించు కొని ఉంటున్న పేద ప్రజలకు, సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కొరకు అవసరమైన 87 ఇల్లు తొలగించేటప్పుడు, అధికారులు సమావేశంలో ఒక సెంటు 11:30 గజాలు ఇస్తామని చెప్పటం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంటు ఇస్తామని చెప్పిన మాటకి విరుద్ధంగా అధికారులు నిర్ణయం హాస్యాస్పదంగా ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు బాధితుల పట్ల మానవతా దక్పథంతో తొలగించే 87 మంది పేద కుటుంబా లకు2 సెంట్లు చొప్పున ఇంటి స్థలం, పట్టా భూమి ఇవ్వాలని కోరారు. ఇచ్చిన పట్టా భూమిలోఇల్లు నిర్మాణం కోసంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాను బ్యాంకులో హామీ పెట్టుకుని, మరొక ఐదు లక్షలు ఆ ఇంటి నిర్మాణానికి దీర్ఘకాల రుణంగా ఇవ్వాలని కోరారు ప్రభుత్వం కేఎల్ రావు కాలనీ బాధితులకుఇచ్చిన స్థలంలో, ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో, బ్యాంకి రుణంతో ఇల్లు నిర్మించుకునే అంతవరకు వారిని యధావిధిగానే, ఇప్పుడున్న నివాసాల్లోనే ఉండనివ్వాలని పేర్కొన్నారు. అలాసాధ్యం కాని పరిస్థితుల్లో వాళ్ళ ఇల్లు నిర్మాణం అయ్యేంతవరకు ప్రతి కుటుంబానికి నెలకు రూ 5000 రూపాయలు ఇంటి అద్దె కింద చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉంటున్న ఇల్లు విలువని ఆధారం చేసుకుని, రెండింతలు నష్టపరిహారం చెల్లించాలని,కొత్తగా ఇచ్చిన ప్లాట్లు లో మౌలిక సదుపాయాలు ప్రభుత్వం వైపు నుంచి కల్పించాలని కోరారు.



అభినందన సభలో టిడిపి నాయకులు

పనిచేసే వారికి గుర్తింపు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పనిచేసే వారికి తెలుగుదేశంపార్టీలో మాత్రమే గుర్తింపు ఉంటుందని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక పిఆర్‌గెస్ట్‌హౌస్‌లో పెదకూరపాడు నియోజవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు రాష్ట్ర డైరెక్టర్‌గా గుడిపూడి చిన రాజుని నియమించిన సందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అద్యక్షులు అర్ధి మల్ల రమేష్ సర్పంచ్ గుడిపూడిరాజు, డిసీ చైర్మన్ వడ్ల మూడి అప్పారావు, మాజీ సర్పంచ్ భాష్యం ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ గోపాలరావు, గళ్ళా బాబురావు, ఆస్పత్రి అభివద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, తెలుగు యువత మండల అధ్యక్షులు గల్లా శివ నాయకులు గంగినేని చిన్న, పాటిబండ్ల యోహాన్ ,కంచర్ల సుధాకర్, అజీముల్లా, ముంతాజ్, గంగినేని లీలావతి, కుమారి పాల్గొని అభినందనలు తెలియజేశారు.

పనుల గుర్తింపునకు ప్రాధాన్యమివ్వండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

రానున్న ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపునకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీఓ కోటమ్మ కోరారు. మంగళవారం మండలంలోని తాళ్లూరు, అబ్బరాజుపాలెం, జలాల్పురం, లగడపాడు, కన్నెగండ్ల గ్రామాలలో ఉపాధి హామీ పనులు గుర్తింపుపై గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలోని పనులు ప్రాధాన్యతగా ప్రతి ఒక్కరూ కావలసిన పనులను అడిగి నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, జూనియర్ ఇంజనీరు, క్షేత్ర సహాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రవికుమార్‌కు రాష్ట్రస్థాయిలో బహుమతి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక పోటీలలో నార్నెపాడు గ్రామంలోని జిఎంఆర్ పబ్లిక్ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు బెజ్జగం రవికుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి బహుమతి అందుకున్న సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గోవిందు శివకుమార్ రెడ్డి ఆయన సతీమణి వెంకటలక్ష్మి అభినందించారు. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీలలో పౌరాణిక పద్యాలు, ఏక పాత్రాభినయంలో 2017లో ఆంధ్రప్రదేశ్ నంది నాటకోత్సవం తెనాలిలో ప్రదర్శించి రవికుమార్ రాష్ట్రస్థాయిలో, మాయా బజార్ నాటికలో అత్యద్భుత అభినయంతో గుర్తింపు తెచ్చుకున్నాడన్నారు.



ఆర్థిక సహాయం చేస్తున్న బాబురావు

జన సైనికుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణానికి చెందిన జన సైనికుడు కొమెర రమణయ్య భార్యకు మాచర్ల పట్టణంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో మేజర్ ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు, అడ్వకేట్ బత్తుల బాబురావు మంగళవారం హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించి, వైద్యఖర్చుల నిమిత్తం రూ. 10వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. బాబురావు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసైనికులకు అండగా ఉండాలనే ఆలోచనకు అనుగుణంగా జన సైనికుడు రమణయ్య కుటుంబానికి భరోసా కల్పించడం జరిగిందన్నారు. బత్తుల శివ, కొమర శ్రీను, డేవిడ్, చెన్నకేశవులు, రామకృష్ణ పాల్గొన్నారు.



శనగలు పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారి శ్రీలత

రాయితీపై శనగలు పంపిణీ

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని పలు గ్రామాలలో 25శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి టి శ్రీలత తెలిపారు. శనగ జెజి 11 విత్తన రకం పూర్తి ఖరీదు కిలో రూ.78లు కాగా 25 సబ్సిడీతో రూ. 58.50 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 150 క్వింటాళ్ల శనగ విత్తనాలు నాదెండ్ల, సాతులూరు, చందవరం, చిరుమామిళ్ల, ఇర్లపాడు, సంక్రాంతి పాడు. గురుజవోలు గ్రామ రైతుసేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయనీ, అవసరం మేరకు పంపిణీ చేస్తారని తెలిపారు.



యడ్లపాడులో...

ప్రజాశక్తి - యడ్లపాడు

శనగలను 20శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం 95 క్వింటాళ్ల శనగ విత్తనాలు ఎడ్లపాడు, జాలాది, తుర్లపాడు, సొలస, లింగారావుపాలెం గ్రామ రైతుసేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



ఆజాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

అబుల్ కలాం ఆజాద్ జయంతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వినూత్న సంస్కరణల ద్వారా దేశంలో విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విశేష కషి చేశారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ టిడిపి నాయకులు టిడిపి నాయకులు సయ్యద్ మాబు, దివ్వెల శ్రీనివాసరావు, షేక్‌జానీ ఖాజవలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

గాంధీయవాదిగా, భారత స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, స్వతంత్ర భారతదేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి సేవలు అందించారని మున్సిపల్ కమీషనర్ డి.వేణుబాబు అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అందని వైద్య విద్య

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

పేదలకు విద్యను, వైద్యాన్ని కూటమి ప్రభుత్వం దూరం చేస్తోందని సత్తెనపల్లి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తాలూకా సెంటర్లోని పిడియం కోర్టు గేట్ పక్కన జరిగిన రాష్ట్ర లీగల్ సెల్ పిలుపు మేరకు సత్తెనపల్లి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమానికి వైపిని లీగల్ సెల్ అధ్యక్షులు ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు గా సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గజ్జలసుధీర్ భార్గవరెడ్డి, పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షురాలు మాధవి పాల్గొన్నారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు. అనం తరం న్యాయవాదులు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ సుధీర్ భార్గవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేదవారికి వైద్యాన్ని వైద్య విద్యను దూరం చేస్తోందని ప్రైవేటీకరణను ఆపేంతవరకు ప్రజల తరపున పోరాడుతామని తెలియజేశారు. ఏడుకొండలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అటకెక్కించిందని, మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ పరం చేసి చేతులు దులుపుకోవాలని చూస్తోందన్నారు. కార్యక్రమంలో వైపిని స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ రాజవరపు శివనాగేశ్వరరావు, వైసిపి స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ చిన్నం మణిబాబు, లీగల్ సెల్ న్యాయవాదులు ఈ.ఎల్లారెడ్డి, ఎంవి సుబ్బారెడ్డి, చిట్టా విజయ భాస్కర్ రెడ్డి, సయ్యద్ రహీం, అంకాల వెంకటేశ్వర్లు, కాసిమాల మార్కు, గుంటూరు మాణిక్యరావు, జూపల్లి శేషయ్య, తెనాలి నవ జ్యోతి బాబు,షేక్ బాల సైదా, లేళ్ళ సాంబిరెడ్డి, బి రామిరెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, షేక్ నాగూర్ బాబు, యు విద్యాసాగర్ రెడ్డి, షేక్ సుభాని, లాజర్, మోజెస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని జిల్లా కోర్టు వద్ద మంగళవారం వైసిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ లీగల్ సెల్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి పొలాల్లో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-ముప్పాళ్ల


మండలంలోని నార్నెపాడు, పలుదేవర్లపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్ రెడ్డి వరి పంటలను పరిశీలించారు.ప్రస్తుతం వరిపైరులో బ్యాక్టీరియా, ఎండుఆకు తెగులు, కాండం తొలుచు పురుగును గమనించడం జరిగింద న్నారు. ఈ తెగులు నివారణకు నత్రజని ఎరువులను తగ్గిం చి పొలంలో నీటిని తీసివేసి ఎకరాకు 20కిలోల పొటాష్ ఎరువును పైరుకు అందించారనీ కోసైడ్ 400 ఎంజి, సేఫ్టో సైక్లిన్ 200ఎంఎల్ పిచికారి చేయాలన్నారు. కాండం తొలెయె పురుగు నివారణకు కార్టఆఫ్ హైడ్రో క్లోరైడ్పర్ ఫోర్‌జీ గుళికలను 8 కిలోలు ఎకరానికి లేక కార్బోఫ్యూరాన్ 3జీ 10 కిలోలు ఎకరానికి మార్చి మార్చి వాడు కోవాలన్నారు. సతైనపల్లి వ్యవసాయ మార్కెట్‌లో త్వరలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు. పత్తిని కొనుగోలు కేంద్రానికి తెచ్చే సమయంలో తేమశాతం తప్పనిసరిగా 8నుండి 12 శాతం వరకు ఉండే విధంగా ఆరబెట్టి తీసుకురావాలన్నారు. ముందుగా రైతులు గ్రామాలలోని రైతుసేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఏఈవో ఎన్‌శేషుబాబు, విఏఏ ఫిలిప్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వంద రోజుల ఉపాధి కల్పిస్తాం

ఏపీఓ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - రాజుపాలెం

గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రతను పెంపొందిం చి, మౌలిక సదుపాయాల అభివద్ధికి దోహదపడే పనుల ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని ఏపీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రాజుపాలెం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో సర్పంచ్ పులిబండ్ల అశోక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఏపీఓ మాట్లాడుతూ గత ఏడాది కన్నా మిన్నగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత లక్ష్యాలను అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో వివరించామన్నారు. వచ్చే ఏడాది ఉపాధి శ్రామికులకు పంట కాలవలు, నీటి సంరక్షణ, రోడ్లు, ద్వారా వేతన ఉపాధిని కల్పించేందుకు నిర్దేశించిన ప్రణాళికలో కూటమి నేతలు, గ్రామ పెద్దలు చేసిన ప్రతిపాదనలను పొందుపరచినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో పులిబండ్ల సాంబశివ రావు, జెట్టి కోటేశ్వరరావు, పెద్దింటి శ్రీనివాసరావు, చొక్కా రాంబాబు,లేబాకుల బ్రహ్మయ్య, తోట సుభాష్,వాసా నాగేశ్వరరావు, గుడిమెట్ల సాంబయ్య, చొక్కా బుల్లెబ్బాయి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీఓ వెంకటేశ్వర్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా ఏజీఎం జానకి రామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నారాయణ విద్యావ్యవస్థలో విద్యార్థుల పట్ల అంకిత భావంతో కూడిన విద్యా ప్రణాళిక రూపొందిస్తారని విద్యార్థులకు అర్థవంతమైన రీతిలో లెసన్ ప్లానింగ్ ద్వారా తరగతులు నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి, కోఆర్డినేటర్స్ రిహానీ, భద్ర రెడ్డి ఇన్చార్జిలు రాజేశ్వరి, ఉదయలక్ష్మి, ఆంజనేయులు, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ రవీంద్ర పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న వెంకటేష్, చైతన్య

ఉర్దూ పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి - నాదెండ్ల

బత్తిన వెంకటనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకటేష్, చైతన్య నాదెండ్ల గ్రామంలోని ఉర్దూ స్కూల్‌కు రూ.10116లు వితరణ చేశారు. పాఠశాలకు బెంచీల నిమిత్తం ఈ మొత్తాన్ని స్కూలుఉపాధ్యాయులు తాజ్, నసీమోన్‌కి అందజేశారు.

ఎపిఎస్‌సి కమిషన్ సభ్యునిగా దాసు

ప్రజాశక్తి - దుర్గి



ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డితో మేకల భిక్షం

వెనుకబడిన పల్నాడు వాసిగా నాకు దక్కిన గౌరవప్రదమైన పదవికి ఎంతగానో గర్వపడుతున్నానని ఏపీఎస్సీ కమిషన్ మెంబర్‌గా ఎంపికాబడిన మేకల భిక్షం అలియాస్ దాస్ మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కోటి మందిలో ఒక్కరిని మాత్రమే వరించే రాజ్యాం గబద్ధ మైన ఎస్సీ కమిషన్‌లో తనకు చోటు కల్పించడం దేవుడిచ్చిన వరమని తెలిపారు. ఈ పదవికి నన్ను ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. పదవికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించి, ప్రోత్సహించిన మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఎంతగానో రుణపడి ఉంటానని మేకల పేర్కొన్నారు. తాను ఈ స్థాయికి రావడానికి సహకరించిన కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రగ్స్‌నివారణపై సదస్సులు, ర్యాలీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

కాకతీయ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ రెండవరోజు జాతీయ విద్యార్థి సేవా కార్యక్రమంలో భాగంగా కన్నెగండ్ల, లగడపాడు గ్రామాల్లో మంగళవారం డ్రగ్స్ పై సదస్సులు, ర్యాలీ స్పెషల్ క్యాంపు చేపట్టారు. ఇందులో భాగంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని గ్రామంలోని అందరి దృష్టికి తీసుకు వెళ్ళే విధంగా ప్రచారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌బాబు మాట్లాడుతూ నేటి యువత గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలై అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతూ చివరకు నేరస్తులుగా మారడం లేక మధ్యలోనే జీవితాన్ని చాలించడం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ షేక్ క్రరీం, ఎం. వందనం,లగడపాడు, కన్నెగండ్ల గ్రామపెద్దలు వట్టికూటి శివరామకష్ణయ్య కోటపాటి శివ నాగ మల్లేశ్వరరావు, పెద్దింటి వెంకట్రావు గారు కోరంపల్లి నరేంద్ర బాబు కోరంపల్లి వెంకట్రామయ్య మోదుగుల చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఎస్సీ బాలికల హాస్టల్ నిర్మాణ పనులు

హాస్టల్ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక దళితవాడలో మంగళగిరి ఎమ్మెల్యే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రూ.3 కోట్ల 50 లక్షలతో అత్యంత అధునాతన సౌకర్యాలతోఎస్సీ బాలికల వసతి గృహం నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. గతంలో శంకుస్థాపన చేసినప్పటికీ అకాల వర్షాలతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. వాతావరణం అనుకూలించడంతో వేగవంతంగా నిర్మాణ పనులు చేపడుతున్నారు. టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ శిధిలా వస్థలో ఉన్న బాలికల హాస్టల్‌ను పడగొట్టి అత్యంత అధునాతన మిషనరీతో, ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థినులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలతో నూతన భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

విద్యార్థులకు బాలల దినోత్సవ పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 14వ తేదీన బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం మంగళగిరిలోని గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ మంగళగిరి బ్రాంచ్ స్కూల్లో పలు రకాల పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఫాన్సీ డ్రెస్, సోలో డాన్స్‌లో పాల్గొనే విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో విచ్చేసి ఉల్లాసంగా పాల్గొన్నారు. రీజనల్ ఇన్చార్జ్ అమీనా బేగం, ప్రిన్సిపల్ చైతన్య ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గుంటూరు ఆక్స్‌ఫర్డ్ చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి , డైరెక్టర్ జోసఫ్ రెడ్డి , విజయ భాస్కర్ రెడ్డి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తులు లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ట్రెజరీకి రావలసిన అవసరం లేదని తమకు ఖాతా ఉన్న బ్యాంకులో ఇవ్వవచ్చని స్థానిక ఎస్‌టిఓ ఎం కె.అశ్విని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తులు జనవరి, ఫిబ్రవరినెలల్లో ట్రెజరీలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. జీవన ప్రమాణ యాప్ ద్వారా సబ్ ట్రెజరీకి మ్యాప్ చేసి ఆన్లైన్ ద్వారా కూడా ఇవ్వవచ్చునని తెలిపారు. పెన్షన్ దారు ట్రెజరీకి రాలేని పరిస్థితిలో ఉంటే అటెండర్‌ను పంపించి ధృవీకరణ చేసుకుంటామనీ, దూర ప్రదేశంలో ఉంటే వీడియో కాల్ చేస్తామని తెలిపారు. ఉద్యోగస్తులు రిటైర్ అయిన తర్వాత మొదటి పెన్షన్ తాము విధులు నిర్వహించిన ట్రెజరీ పరిధిలో తీసుకోవాల్సి ఉంటుందని అనంతరం తాము నివాసముండే చోటికి మార్చుకునే అవకాశం ఉందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు

'ప్రలోభాలకు గురై అవిశ్వాస తీర్మానం'

ప్రజాశక్తి - పెదకాకాని

అధికార ప్రభుత్వం ప్రలోభాలకు గురి చేయటం వల్లే తనపై సొంత పార్టీ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం పెట్టారని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తనపై ఎమ్మెల్యే నరేంద్ర చేసిన ఆరోపణలు అవాస్తవమని, ఇందుకు ఏ చర్చకైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. కల్పిత ఆధారాలతో తనపై తప్పుడు కేసు లు పెట్టి జైలుపాలు చేశారని అన్నారు. నేను ఎలాంటి భూకబ్జాలకు అవినీతికి పాల్పడలేదని తెలుగుదేశం విధేయుడుగా ఉన్నప్పుడు తనపై రాని ఆరోపణలు వైసిపి లో చేరడం వల్లనే చేస్తున్నారన్నారని అన్నారు. సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షులు ఎమ్.మల్లికార్జున రెడ్డి,కష్ణారెడ్డి, మురళి రెడ్డి పాల్గొన్నారు.

పాలకులు మారుతున్నా...మారని రైతు బతుకు



మహాసభలో మాట్లాడుతున్న జొన్న శివశంకర్

కాజాలో రైతు సంఘం మహాసభ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పాలకులు మారుతున్నా రైతుల పరిస్థితి దుర్భరంగానే ఉందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్న శివశంకర్ పేర్కొన్నారు. మండలంలోని కాజా గ్రామంలో ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం మండల 3వ మహాసభ మంగళవారం జరిగింది. సభకు సంఘ మండల కార్యదర్శి తమ్మ ప్రసాద్ రెడ్డి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా గండికోట బాబు వరప్రసాద్ అధ్యక్షత వహించారు. ప్రారంభ సభలో జొన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతాంగ సంక్షేమం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు తప్ప ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఎన్నికల సమయంలో, ప్రతిపక్ష హోదా ఉన్న సమయంలో వారికి రైతులు గుర్తుకొస్తారని మద్దతు ధర అంటూ గొగ్గోలు పెడతారని ఎన్నికల్లో గెలిచాక బోడి మల్లన్న సామెతగా వ్యవహరిస్తున్నారని వివరించారు. 2014లో మోడీ రైతులకు మద్దతు ధరను ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మరిచి రైతులకు వ్యతిరేకంగా నిలిచిన సంగతి తెలిసిందే అన్నారు. మద్దతు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. పల్నాడు జిల్లాలో మిర్చి ధరలు పడిపోవడంతో ముగ్గురు యువ రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుర్తు చేశారు. ట్రంపు సుంకాల కారణంగా రొయ్యల ఎగుమతి తగ్గి పోయి ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ఏలూరు ప్రాంతంలో కోకో, పామాయిల్, ఉల్లి, అరటి పంటలకు కనీస మద్దతు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. గతంలో సీసీఐ ల ద్వారా కొనుగోలు ఏ మేరకు జరిగాయో అందరికీ తెలిసిందే అన్నారు. ఎన్నికల ముందు పాల పోషక యూనిట్లను పెట్టి పాడి రైతులను ఆదుకుంటామని కూటమి నేతలు చేసిన వాగ్దానం మరిచారని తెలిపారు. పసుపు యార్డు దగ్ధమైనప్పుడు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ ఆందోళనలో చేపట్టామని చెప్పారు. ట్రంప్ సుంకాలను విధిస్తుంటే మోడీ ప్రభుత్వం ఎదుఠెడ్డి నిలబడాల్సింది పోయి దాసోహమంటూ కాళ్ల బేరానికి వెళ్లి బలవంతంగా ముడి చమురు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. స్మార్ట్ మీటర్లు పెట్టమని, అవి పెడితే పగలగొట్టండంటూ చెప్పిన నేత నేడు స్మార్ట్ మీటర్లను ఎందుకు బిగిస్తున్నారని ప్రశ్నించారు. నిబంధనల పేరుతో తుపానుకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంలో జాప్యం చేయడం తగదు అన్నారు. తొలుత రైతు సంఘ జెండాను నాయకులు ఆళ్ల సాంబిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ములక శివ సాంబిరెడ్డి, వల్లూరు భారతి, డి. వెంకటరెడ్డి, బి కోటేశ్వరి, ఈదా ప్రతాపరెడ్డి, దుర్గా రెడ్డి పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండండి : కమిషనర్

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ కమిషనర్ ఎస్ ఆలీబాష మంగళవారం తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీధి కుక్కలను పట్టడం, టీకాలు వేస్తున్నారని తెలిపారు. వీధి కుక్కల కోసం ప్రత్యేక ఆహార ప్రాంతాలు ఏర్పాటు చేయాలనీ, హెల్ప్ లైనులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అన్ని విద్యాసంస్థలు, ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మెడికల్ కళాశాలలు, ప్రజా క్రీడా సముదాయాలు, స్టేడియాలు, బస్ స్టాండ్లు/డిపోలు (ఇంటర్-స్టేట్ బస్ టెర్మినల్స్ సహా) రైల్వే స్టేషనలు వారు వీధి కుక్కలు లోపలికి ప్రవేశించకుండా తగిన కంచెలు, గోడలు, గేట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కాజాలో రూ.30 లక్షల వ్యయంతో 101 కేన్నెల్స్ సామర్థ్యంతో రోజుకు షుమారు 30 ఆపరేషన్లు నిర్వహించు సదుపాయంతో స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారి నిర్వహణలో రెండు వెటర్నరీ సర్జన్లు, ఏడుగురు సహాయక సిబ్బందితో యాని మల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను గతేడాది నవంబర్ 23వ తేదీన ప్రారంభించినట్లుగా తెలిపారు. ఇప్పటివరకు సుమారు 6,111 కుక్కలకు ఏబిసి ఆపరేషన్లు, యాంటి రేబిస్ వాక్సిన్ వేసినట్లు చెప్పారు. కుక్కల బెడదతో బాధ పడు తున్న వారు కాల్ సెంటర్ : 08645-295192, 7093912653 నంబర్లకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారమివ్వాలన్నారు.



పోతినేనిని సత్కరిస్తున్న విన్నకోట శ్రీనివాసరావు

పోతినేనిని కలిసిన శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కార్యాలయంలో నూతనంగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావు మంగళవారం టీడీపీలోని తమ సామాజిక వర్గం నాయకులతో కలసి పోతినేనిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. అనంతరం పోతినేని మాట్లాడారు. మంత్రి నారాలోకేష్ నియోజక వర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు పదవుల పంపకంలో న్యా యం చేస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే కమ్యూనిజం భావాలతో ఉన్న విన్నకోట టీడీపీ అభివృద్ధికి, పార్టీ గెలుపునకు చేసిన కృషిని గుర్తించి కార్పొరేషన్ డైరెక్టర్‌తో గౌరవించడం అభి నంద నీయమన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని పోతినేని ఆకాంక్షిం చారు. విన్నకోట శ్రీనివాసరావు వెంట టిడిపి నాయకులు తోట సాంబశివరావు, రంగశెట్టి నరేంద్ర, ఆకుల ఉమామహేశ్వరరావు, అన్నెం కుసుమ, గాదె శ్రీనివాసరావు, మిరియాల సత్యనారాయణ, రాఘవరపు బాలకష్ణ, మల్లాది శ్రీనివాసరావు, మోతుకూరి రవి, కాపు సంఘం నాయకులు కంకణాల శంకర్, చిట్టెం అవినాష్, తిరుమల శెట్టి మురళి ఉన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని సుద్ధపల్లి, శేకూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఏడిఏ వీ రామ కోటేశ్వరి రైతులకు ఈ క్రాఫ్ బుకింగ్, వరి వడ తెగులు, సుడి దోమ నివారణపై అవగాహన కల్పించారు. రాబోవు మరో రెండు మూడు వారాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. వరి పంటలో వడ తెగులు నివారణకు ప్రోపోనజోల్ మిల్లీలీటర్ లేదా వాలిడా మైసిన్ రెండు మిల్లీలీటర్లు లేదా ఎక్సోనోజోల్ రెండు మిల్లీ కలిపి దుబ్బులు తడిచేలా పిచికారి చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. అధికంగా నీటి ప్రవాహం తర్వాత వరి పొలంలో సుడిదోమ ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వరి పంట కోత దశలో వర్షం వలన గింజలు మొలకెత్తకుండా కోతకు ముందు వర్షాలు వస్తే వరి వెన్నుల మీద ఐదు శాతం ఉప్పు నీటిని లీటర్ నీటికి 50 గ్రాములు ఉప్పుని కలిపి పిచికారి చేయాలని వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి మోహన్ శుద్ధపల్లి, సేకూరు గ్రామ వ్యవసాయ సహాయకులు అఖిల, వర్ష, పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయాధికారి ఎన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం కొల్లిపర మండలంలోని అన్నవరం హనుమాన్‌పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది నిర్వహించారు ఎం.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు రైతు సేవ కేంద్రాల్లో పంట నమో దు రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారి దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేస్తారన్నారు. దళారులను నమ్మి మోస పోవద్దు అన్నారు. ధాన్యం కొనుగోలులో ఏ దశలోనైనా రైతు నష్టపో కుండా పూర్తి పారదర్శకత్వంతో రైతుకు పూర్తి మద్దతు ధర వచ్చే విధంగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు సాధారణ రకం ధాన్యం 75 కిలోలకు రూ. 1777 గ్రేట్ ఏ రకం ధాన్యానికి రు 1799 మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిం దని తెలిపారు.



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

343 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావలసిన బకాయిల కోసం ఏ సి సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 343 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో మహిళలు తుపాకుల దుర్గాభవాని, ఏనుగుల రమాదేవి, ఈధులముడి శారమ్మా, షైకఇమాంభి,దర్శి నాగమల్లీశ్వరి కూర్చున్నారు. దీక్షలను కార్మికులు వై సాంబశివరావు, ఎం గురవయ్య, ఎంఆశీర్వాదం, తుపాకుల నాగేశ్వరావు, ఎస్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్మికులకు న్యాయం ఆలస్యం అయినా అన్యాయం మాత్రం జరగదని, కొంచం ఓపిక పట్టాలని ఏఐఫ్‌టీయూన్యూ నాయకుడు కొర్రపాటి. ఆదినారాయణ అన్నారు.



బంగారు పతకం సాధించిన విద్యార్థులతో హెచ్‌ఎం. ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి -చేబ్రోలు

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో నారా కోడూరు జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇటీవల తెనాలిమున్సిపల్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హ్యాండ్ బాల్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరులో చదువుతున్న 10వతరగతి విద్యార్థులు పి.పిరోజ్ ఖాన్, ఎ. యువకృష్ణ , బి.విజయ్, ఎన్.చార్లెస్ వెస్లీ పాల్గొన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ టీంతరపున ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారని ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలియజేశారు. హ్యాండ్‌బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు నాదేండ్ల ఉమా మహేశ్వరి, అనిలకుమారి, బి.రత్న ప్రకాష్ ఉపాధ్యాయ బృందం విద్యాకమిటీ సభ్యులు అభినందించారు.

పలు వార్డుల్లో పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ పరిధిలో పలువార్డులలో మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు మంగళవారం పర్యటించారు. వార్డులో ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. 16వవార్డులో వైకుంటపురం వెనుక ప్రాంతంలో రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరారు. 14, 16 వార్డులలో ప్రత్యేక పారి శుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్యం నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. వ్యర్థాలను కాలువలలో వేయకుండా పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహక రించాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ ఇంజనీర్ ఎం.శ్రీకాంత్, మున్సిపల్ ఆరోగ్యాధికారి ఎం.ఏసుబాబు, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు శానిటరీ సెక్రటరీలు ఉన్నారు.

బాలోత్సవం బ్రోచర్లు అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళగిరిలోని అరవింద మోడల్ స్కూల్‌లో ఈనెల 29, 30 తేదీల్లో జరిగే మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం 3వ పిల్లల పండుగ బ్రోచర్లు అందజేత కార్యక్రమం మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. తాడేపల్లి పట్టణంలోని అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, బిట్ర రామారావు, తాడేపల్లి మెయిన్ స్కూల్ ప్రధానో పా ధ్యాయులు కెవిఆర్ మాస్టారు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బీమి రెడ్డి తాతి రెడ్డి , భాస్కర్, ఎస్.కె బాజీ సైదా, అంబేద్కర్ పాల్గొన్నారు.

పోక్సో కేసులో దోషికి ఏడాది జైలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రేమించాలంటూ బాలికను ఒత్తిడి చేయడంతోపాటు అసభ్యంగా ప్రవర్తించిన కేసులో మండల కేంద్రమైన ముప్పాళ్ల గ్రామానికి చెందిన షేక్ నజీర్‌పై పోక్సో చట్టం కేసు కింద ఏడాది జైలు, రూ.2 వేల జరిమానా విధిస్తూ గుంటూరు ఫోక్సో కోర్టు మంగళవారం తీర్పునిచ్చిందని ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. 2021లో జరిగిన ఘటనపై బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని, పోలీసు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జీషీటు దాఖలు చేయగా నేరం రుజువు కావడంతో కోర్టు శిక్ష విధించినట్లు చెప్పారు.

స్టూడెంట్ అసెంబ్లీకి గురుకుల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



మండలంలోని రామకృష్ణాపురం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి ముళ్లపూడి వరప్రకాష్ స్టూడెంట్ అసెంబ్లీకి ఎంపికయ్యాడు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వికసిత ఆంధ్రప్రదేశ్‌లో బాగంగా ఈనెల 26న నిర్వహించే స్టూడెంట్ అసెంబ్లీకి వరప్రకాష్ హాజరుకానున్నాడు. వరప్రకాష్‌ను ప్రిన్సిపాల్ జిశ్రీనివాసరావు, శిక్షణిచ్చిన సోషల్ టీచర్ ఎన్.మంజూల అభినందించారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపేయాలి : వైసిపి బిసి సెల్

ప్రజాశక్తి-సత్తెనపల్లి



ప్రభుత్వ, ప్రైవేటు పార్టనర్‌షిప్ పేరుతో రాష్ట్రంలోని 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు 66 ఏళ్లపాటు అప్పగించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని వైసిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజవరపు శివనాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఎకరం 99 పైసలు చొప్పున పెట్టుబడిదారులకు ప్రభుత్వం దోచిపెడుతోందని, పేదలకు ఉచిత వైద్యం అందకుండా చేస్తోందని విమర్శించారు. ఒక మెడికల్ కాలేజీ కింద 150 ఎంబిబిఎస్ సీట్లు, 24 పీజీ సీట్లు, 625 పడకల హాస్పిటల్ ఉండటం వల్ల పేదలకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్య అందుంతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో 590ని రద్దు చేయాలని, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని కోరారు. లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని జూలకల్లు గ్రామ సమీపంలో మంగళవారం జరిగింది. పట్టణ ఎస్సై మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లాపల్లి మండలం మేకలదిన్నె గ్రామానికి చెందిన బాణావత్ సేవా నాయక్ (47) కొంతకాలం క్రితం పిడుగురాళ్ల వచ్చి సూర్య సెమ్ వద్ద చిన్న టిఫిన్ హోటల్ నడుపుతున్నాడు. మంగళవారం ఆయన సొంతూరుకు ద్విచక్ర వాహనంపై వెళుండగా జూలకల్లు-కారంపూడి గ్రామాల మధ్య వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.



మెగా జాబ్‌మేళాలలో 372 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట మండలం కేసనపల్లిలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డిసి), ఈశ్వర్ కళాశాల సంయుక్తంగా మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించింది. టెక్ మహీంద్రా, కియా మోటర్స్, అపోలో ఫార్మసీ, హెటెరో డ్రగ్స్, ముతుట్ ఫైనాన్స్ తదితర 38 ప్రముఖ కంపెనీలు ఎంపికలు చేపట్టగా 1,456 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 372 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నిరుద్యోగులకు, ప్రతిభ కలిగిన విద్యావంతులు ఉద్యోగ సాధనలో ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి లేకుండా, ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్యోగాలు పొందడానికి ఈ జాబ్ మేళా అమూల్యమైన అవకాశమన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు చేస్తున్న కృషి మరింత బలపడుతుందని, వలసలు తగ్గుతాయన్నాని అన్నారు. పల్నాడు జిల్లా ఏపీఎస్ఎస్‌డిసి నైపుణ్య అభివృద్ధి అధికారి తమ్మాజిరావు మాట్లాడుతూ విద్యార్హతతో పాటు సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ కలిగి ఉన్నవారికి ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు ప్రత్యేక నైపుణ్యాలపై పట్టు సాధించి ఉద్యోగార్హులుగా మారాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ నైపుణ్యం అందరిలోనూ ఉంటుందని, దానిని గుర్తించ గలిగే సామర్థ్యం పెంపొందించుకున్నప్పుడే మనలోని శక్తి సామర్థ్యాలు బయట పడతాయని చెప్పారు. అటువంటి శక్తి సామర్థ్యాలు పుణికి పుచ్చుకునేందుకు ఈ జాబ్ మేళా ఎంతగానో దోహదపడుతుందన్నారు. కళాశాల సెక్రటరీ - కారస్పాండెంట్ ఎస్.కె.కరీం మొహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఏపీఎస్ఎస్‌డిసి సంస్థ ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా ఏర్పాటు హర్షణీయమన్నారు. ఎంపీడీఓ రత్నకుమారి మాట్లాడుతూ విద్యాసంవత్సరం పూర్తయ్యేలోపే ఉద్యోగ సాధన దిశగా ప్రతి విద్యార్థి ప్రణాళికలు వేసుకుంటేనే సఫలీకృతులు కాగలరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించి, విద్యా వ్యవస్థను పటిష్టం చేసి, ఉద్యోగాల కల్పనను మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ షేక్ ముజీర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె.నజీమా పాల్గొన్నారు.

నడింపాలెంలో పారిశ్రామిక పార్కుకు శంకుస్థాపన



ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని నడింపాలెంలో ఏపీఐఐసి ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఇ పారిశ్రామిక పార్కుకు సిఎం చంద్రబాబు మంగళవారం ఉదయం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం సాయంత్రం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బి.రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలనే ధ్యేయంతో సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు వస్తే ఇక్కడి వారికి ఉపాధి, ఉద్యోగాలు దొరుకుతాయని, ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుందని చెప్పారు. పారిశ్రామిక శాఖ జోనల్ మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు రాష్ట్రంలో మొదటిగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో స్థల సేకరణతో పాటు నిధులు కూడా మంజూరరైనట్లు చెప్పారు. నెలలో పనులు పూర్తి చేస్తామన్నారు. టిడిపి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, ఏపీ ఐఐసి గుంటూరు జిల్లా డిప్యూటీ జోనల్ మేనేజర్ సువర్ణఘని, తహశీల్దార్ సుజాత, సర్పంచ్ పాలేపు కుమారి, ఆర్ఐ దినకర్, విఆర్ఓ సీతయ్య, నాయకులు జి.శివరామ్ ప్రసాద్, కె.పెంటరెడ్డి, కె.నాగేశ్వరావు, కె.శ్రీనివాసరావు, కె.సుబ్బారెడ్డి, వి.సుబ్బారావు, ఎం.రవి పాల్గొన్నారు.

పప్పులు, చిరుధాన్యాలు ఎంత పండించినా కొంటాం : కేంద్ర మంత్రి

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు జరిగితే ఆర్థిక పురోగతికి దోహదమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ లో భాగంగా నగర ప్రముఖుల సమ్మేళనం స్థానిక ఎల్వీఆర్ క్లబ్‌లో మంగళవారం సాయంత్రం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకురి తిరుపతిరావు అధ్యక్షత వహించారు. శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ప్రతి ఏటా నాలుగైదు రాష్ట్రాలకు ఎన్నికల వల్ల ఖర్చుతో పాటు పాలన యంత్రాంగం కూడా అభివృద్ధిపై కేంద్రీకరించలేకపోతున్నామన్నారు. తుపానుకు పంట దెబ్బతిన్న రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అమెరికా అధ్యక్షుడు విధించే సుంకాలకు భయపడబోమని, అమెరికా ద్వారాలు మూస్తే, ప్రపంచంలోని మిగిలిన దేశాల తలుపులు తెరుచుకుంటాయనీ చెప్పారు. పప్పులు, చిరుధాన్యాలు మనం బయటినుండి తెప్పించుకుంటున్నామని, మనమే ఎందుకు పండించుకోకూడదనీ అన్నారు. రైతులు వీటిని ఎంత పండించినా మద్దతు ధరకు కొనటానికి కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, నాయకులు నాగోతు రమేష్ నాయుడు, మట్టా ప్రసాద్, వల్లూరు జయప్రకాష్ నారాయణ, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టుబాకో చైర్మన్ యశ్వంత్ పాల్గొన్నారు.

కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి- తాడేపల్లి



గుర్తు తెలియని మృతదేహం

సీతానగరం వైపు కృష్ణ నదిలో సుమారు 30 సంవత్సరాలు వయసుగల గుర్తు తెలియని పురుషుని మృత దేహాన్ని మంగళవారం తాడేపల్లి పోలీసులు కనుగొన్నారు. మృతుడి వంటిపై నలుపు, గచ్చకాయ రంగు కలిసిన జీన్స్ ప్యాంటు, తెలుపు మీద గచ్చకాయ రంగు డిజైన్ చొక్కా ఉన్నాయి. మృతునికి సంబంధించిన వారు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై ఎస్ కే ఖాజావలి తెలిపారు.

నవోదయ పరీక్షకు ఉచిత శిక్షణ అభినందనీయం : ఎంఇఒ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్వామి వివేకానంద స్ఫూర్తితో శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోవిందరెడ్డి నవోదయ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మాచర్ల మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్ అన్నారు. సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూనగర్‌లోని యుపి స్కూల్లో నవోదయ ఉచిత కోచింగ్ సెంటర్‌ను మంగళవారం ఎంఈవో ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవోదయ స్కూల్స్‌లో సీటు సంపాదిస్తే ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య, హాస్టల్ వసతి కల్పిస్తారని తెలిపారు. నవోదయ ఉచిత కోచింగ్ కొరకు నాలుగో తరగతి, ఐదో తరగతి విద్యార్థులు రోజు సాయంత్రం ఐదు గంటలకు మాచర్ల నెహ్రూనగర్‌లోని యుపి స్కూల్‌కు రావాలని మెట్టు గోవిందరెడ్డి కోరారు.

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని పెద కూరపాడు గ్రంథాలయాధికారి మహమ్మద్ ఆలీ ఒక ప్రకటనలో కోరారు. ఈ వారోత్సవాలలో రోజూ ఒక్కొక్క అంశంపై పోటీలు అవగాహన సదస్సులు ఉంటాయన్నారు. విద్యార్థులు యువత స్థానిక పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతల సబ్ స్టేషన్ 33 కేవీ ఫీడర్‌కు సంబంధించి ఆర్డిఎస్ఎస్ పనులు జరుగుతున్నందున రెంటచింతల, రెంటాల, మిట్టగుడి పాడు గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నట్లు ఏఈ మస్తాన్ వలి చెప్పారు. రైతులకు వేకువ జామున 4 నుంచి ఉదయం 9 గంటల వరకు త్రీఫేజ్ కరెంట్ ఇస్తామన్నారు.

పోయిన మొబైల్ తెచ్చిచ్చిన పోలీసులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



సైదాకు మొబైల్ అందజేస్తున్న సిఐ హైమారావు

సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన షేక్ సైదా తన మొబైల్ పోయిందని సత్తెనపల్లి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూరల్ సిఐ ఆధ్వర్యంలో పోలీసులు మొబైల్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు. మొబైల్‌ను రూరల్ సిఐ ఎం హైమారావు సైదాకు మంగళ వారం అప్పగించారు.

ప్రత్యేక శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం మున్సిపల్ అతిథి గహంలో బంగ్లాలో మంగళవారం పట్టణ వార్డు పర్యావరణ కార్యదర్శులు, ఎమినిటీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎం. జస్వంతరావు పాల్గొని మాట్లాడుతూ, నరసరావుపేట పురపాలక సంఘ కార్యాలయాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా డిక్లేర్ చేయటం జరిగిందన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి పలు రకాలుగా (భూమి, నీరు, గాలి) హాని కలిగిస్తుందన్నారు. అనంతరం కరపత్రా లను ఆవిష్కరించారు. మున్సిపల్ యంఇ, ఎఇ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, రెవిన్యూ ఆఫీసర్, (ఏఐఐఎల్ఎస్జి) స్టేట్ కో-ఆర్డినే టర్ శివన్నారాయణ, పల్నాడుజిల్లా కో-ఆర్డినేటర్ శివపార్వతి, సాయి, సచివాలయ పర్యావరణ, ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించండి

ప్రజాశక్తి - ఫిరంగిపురం



ప్రతిభ చూపిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

సరైన అవకాశాలు కల్పించడం ద్వారా విద్యార్థులలో దాగివున్న సజనాత్మక శక్తి నైపుణ్యాలను వెలికి తీయవచ్చు అని కొరిటిపాటి సతీష్ తెలియజేశారు. స్థానిక డాక్టర్ రంజన్ బాబు కమ్యూనిటీ జూనియర్ కాలేజీలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. దీనాపూర్ క్యాంపస్‌లో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మానవతా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్‌రంజన్ బాబు కమ్యూనిటీ జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం ఆజాద్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఏడు విభాగాలుగా విడిపోయి సమకాలిన విద్యా అంశాలపై ప్రతి విద్యార్థి తన అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, గురించి విద్యార్థిని విద్యార్థులు మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల తమకు లభించిన అవకాశాలను బట్టి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో ముఖ్య అధితిగా కోరిటేపాటి. సతీష్ సెక్రటరీ, కోరిటేపాటి పావని మహిళా విభాగం, మోకా రాధాకబుష్ణ మేనేజర్ ఆర్‌సిజెసి కళాశాల ప్రిన్సి పల్ ఎం.డి సుదర్శన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల చర్చా కార్య క్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు.

క్విజ్ విజేత సౌమ్యకు ఎమ్మెల్యే అభినందన

ప్రజాశక్తి - పొన్నూరు



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఇటీవల నారా కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం పై జరిగిన నియోజక వర్గ స్థాయి క్విజ్ పోటీలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రుద్రపాటి సౌమ్య, ఉప్పాల లక్ష్మి ప్రసన్న ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 26న నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి పొన్నూరు నియోజక వర్గము నుండి మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సౌమ్య ప్రాతినిధ్యం వహిస్తుండం విశేషం. ఈ సందర్భంగా పొన్నూరు నియోజక వర్గ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరెంద్ర కుమార్ మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ మాక్ అసెంబ్లీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని వీరిని ఆశీర్వదించారు. రాజ్యాంగంపై అవగాహన పెంచుకొనేందుకు, అసెంబ్లీ ఎలా నిర్వహిస్తారన్న విషయాలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసు కునేందుకు ఇది చక్కటి అవాకాశమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు మండల విద్యా శాఖాధికారి - 2 శ్రీ కె. విజయ భాస్కర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాచవరం ఉపాధ్యాయులు శేఖర్ మహబూబ్ భాషా, గైడ్ పి. విజయకుమార్ పి.శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియ జేసారు.

జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాశక్తి - విజయపూర్‌సౌత్

స్థానిక ఎ.పి. రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఐఐసి ఆధ్వ ర్యం లో జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. షేక్ నయీంభాను అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన వివిధ విద్యావిధానాల సరించి సమ గ్రంగా వివరించారు. డాక్టర్ సిహెచ్ కిరణ్‌కుమార్ మాట్లా డుతూ నవంబరు 11న జాతీయ విద్యాదినోత్సవంగా జరుపు కుంటామని, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదినో త్స వాన్ని 2008 నుండి భారత ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. జాతీయ విద్యావిధానం 2020 గురించి విద్యార్థులకు విపులంగా తెలియ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల జెఐసి కన్వీనర్ డాక్టర్ యం. యానాదిరావు అధ్యాపక, అధ్యాపకేతర

ఎంఏఎం ఉమెన్స్ కళాశాలలో వర్క్‌షాప్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న రామశేషగిరిరావు

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలోని ఎంఏఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, ఇండస్ట్రీ 4.0 టూల్స్ ఫర్ ఇన్నోవేటర్స్, ఎంట్రప్రెన్యూర్స్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమవరానికి చెందిన విష్ణు మహిళా ఇంజనీరింగ్ కాలేజీ డాక్టర్ అనుజ్, డాక్టర్ అనోచ్ రిసోర్స్ పర్సన్లుగా హాజరై విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ టూల్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో అత్యంత శక్తివంతమైన ఆయుధంగా మారుతుందని, ప్రతి విద్యార్థి ఈ రంగంలో నైపుణ్యం సంపాదించాలన్నారు. రోబోటిక్స్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కలయికతో ఇండస్ట్రీ 4.0 ద్వారా మనిషి జీవితంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటు న్నాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు, సమన్వయకర్త రాధిక, ఇతర విభాగా ధిపతులు రవిశంకర్, నవీన్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మంగళవారం నరసరావుపేటలో అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు ముస్లిం మైనారిటీ సోదరులు, కూటమి నాయకులు, విద్యార్థులతో నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరయ్యారు. ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పల్నాడు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆజాద్ వారి జీవితం, స్వాతంత్ర్య సమరంలోని కషి, విద్యా రంగంలో చేసిన సేవల గురించి ఎమ్మెల్యే అరవిందబాబు వివరించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మౌలానా ఆజాద్‌ల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, మైనారిటీ సంఘం నాయకులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మౌలానా జీవిత చరిత్రపై చర్చా సెషన్, విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - తెనాలి

విద్యావేత్త, విద్యాశాఖ మాజీ మంత్రి మౌలానాఅబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలను స్థానిక కొత్తపేట టిడిపి కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యారంగంలో ఆయన చేసిన సంస్కర ణలను కొనియాడారు. మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, షేక్ నాసర్, మొహి ద్దీన్, కరిముల్లా, బాజీ, రబ్బానీ, ఖాసిం, నాగూర్ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో...

స్థానిక బాలాజీ రావుపేట లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్ట్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఐక్య వేదిక వ్యవస్థా పక అధ్యక్షులు అక్కి దాస్ కిరణ్ కుమార్, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం సురేష్, బ్రదర్ ఆనందన్న, పినపాటి రవికిరణ్, కమాదుల స్వామి, కుర్రజస్వంత్ యాదవ్, నల్లగండ్ల రవిచంద్ర బండ్లమూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏవో సుబ్రహ్మణ్యం

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని పాలపర్రు, రాజుపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. శనగ పంటలో వేరు కుళ్ళు తెగులు రాకుండా ట్రైకోడెర్మావిరిడి ఒక కేజీ విత్తనానికి 5 నుంచి 8 గ్రాములు చొప్పున విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పత్తి పంట లో గులాబీ రంగు పురుగు ఉధృతంగా ఉందని వేప నూనె, దయోడికార్బ్ మందులు వాడుకోవాలని సూచించారు. విత్తన శనగలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాలలో తెలిపితే ఏపీ సీడ్స్ ద్వారా రైతులకు సరఫరా చేస్తామని తెలిపారు. క్విం టాలు శనగలు సబ్సిడీతో 5,850 రూపాయలకు అందిస్తా మన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

రబి సీజన్‌కు సంబంధించి పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం రూరల్ గ్రామం బుర్రిపాలెం, అర్బన్ పరిధిలో నిర్వహించారు. రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి కె. సుధీర్‌బాబు మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంటలకు ఉపయోగించే జొన్న, మొక్కజొన్న విత్తనాలు కొనుగోలులో రైతులు మెళుకువలు పాటించాలన్నారు. విత్తనాలు కచ్చితంగా ప్రభుత్వ లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద కొనుగోలు చేయాలని, కచ్చితంగా బిల్ తీసుకోవాలని చెప్పారు. వ్యవసాయా ధికారుల సూచనల మేరకే ఎరువులు ఉపయోగించాలని చెప్పారు. మోతాదుకు మించిన ఎరువుల వినియోగం దిగుబడికి, భూమికి చేటన్నారు. ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, మద్దతు ధర క్వింటాల్ కు గ్రేడ్ వన్ రకం రూ.2389, సాధారణ రకం రూ. రూ.2369లుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించాలన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి పి.మురళి, విఏఏ శ్రీవిద్య, రైతులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రత్తిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పెదకూరపాడు మండల వ్యవసాయాధికారి డి.కృష్ణయ్య కోరారు. మంగళవారం మండలంలోని జలాల్ పురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రత్తిలో తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ ఎకరానికి 400 గ్రాములు, స్టెప్టో సైక్లిన్ 18 గ్రాములు కలిపి వాడాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకులు, రైతులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వరిలో మానిపండు తెగులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చిలువూరు కంఠంరాజు కొండూరు గ్రామ పరిసరాలలోని వరి పంటలో మానిపండు తెగులు ఆశిస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు తెలిపారు. మంగళవారం ఈ గ్రామాల పరిధిలోని వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు అనేక సూచనలు చేశారు. ఈ తెగులు వలన కంకులలో గింజలు తొలి దశలో ముదురు నారింజరంగు రెండవ దశలో నలుపుగా మారుతాయి అన్నారు. దీని వలన పంట దిగుబడి బాగా తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. నివారణకు ఒక ఎకరానికి 200 %ఎశ్రీ% ప్రోపి కొన జోల్ పిచికారి చేయాలని లేని పక్షంలో వెంటనే వ్యవసాయ అధికారిని గాని లేదా వ్యవసాయ సిబ్బందిని గాని సంప్రదించాలన్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా 21 విడత నగదు బదిలీ కోసం రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ రైతు సేవ కేంద్రం లేదా పిఎం కిసాన్ మొబైల్ యాప్ ద్వారా ఈ కేవైసీ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి సిహెచ్ ప్రజ్ఞాన్ విఏఏ లు చంద్రశేఖర్ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF PRL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S. 1121/2023

BETWEEN
STATE BANK OF INDIA, RACPC-1, Vijayawada, Rep by its Chief Manager .... Plaintiff
AND
Kamara Damodar son of Kamara Achary, Territory Manager, LIC HFL, D.No. 6-15-24, 1st floor 5/1, Arundalpet, Guntur - 522 002. .... Defendant

Defendant take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs. 9,88,966/- under the loan account no. 38206699184 and the said suit stands posted to 28-11-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.
Gudivadavari Street, Vijayawada -1.

IN THE COURT OF PRL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S. 2002/2022

BETWEEN
STATE BANK OF INDIA, RACPC-11, Vijayawada Rep by its Chief Manager .....Plaintiff
AND
1. Shaik Sadiq son of Shaik Abdul Salam
2. Shaik Saida Bi wife of Shaik Sadiq

1 And 2 reside in D.No. 7-56, Thulluru - 522 237, Guntur district ... Defendants

Defendants take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs. 82,284/- under the loan account no. 38156884069 and the said suit stands posted to 02-12-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.
Gudivadavari Street, Vijayawada -1.

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C.19 OF 2025

Between:
M/s DhanalakshmiSrinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole Branch, Rep. by its Manager/Foreman .....Disputant
AND
Akkala Lakshmi Satya Narayana & Others ...Opponents

To
Opp 1):- Akkala Lakshmi Satya Narayana, S/o. A.Hanumantha Rao, Aged about 54 years, Working as:S.G.T, Telugu, E.P.Id.No.0621096, M.P.U.P School (U.G) Telaprolu Post, Tenali Md, Guntur Dist. 521109, R/at:D.No:7-36-25,1st Floor Akkala Vari Street Main Road Tenali Post, Guntur Dist-522201.
Opp 2) :- Kondru Naveen, S/o. K. Prabhakar, Aged about 45 years, Working as: Veterinary Assistat, E. P. Id. No.0684759, Animal Husbandry, O/o. Veterinary Asst. Sergeon Ananthavaram Post, Kolluru Md, Bapatla Dist. 522324, R/at: D.No: 10-1-21, Chenchupeta, Tenali Post, Guntur Dist. 522201.
Opp 5):- Akkala Sridevi, W/o. A.Lakshmi Satyanarayana, Aged about 48 years, R/at:D.No7-36-25, 1st Floor, Akkala Vari Street Main Road Tenali, Guntur Dist. 522201.

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs.5,51,929/- with subsequent interest and costs and the matter stands posted to 25-11-2025 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 A.M failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY REGISTRAR ORDER)
DEPUTY REGISTER OF CHITS
ONGOLE

PUBLIC NOTICE

We have been duly instructed by our clients **1.** Kodali Venkata Narasimha Rao, S/o. Kodall Koti Rama Murthy. Rio. Door No 11-350/B, Old Mangalagiri, Mangalagiri Town. Guntur District **2.** Kodali Subba Rao, Sto. Kodali Koti Rama Murthy R/o. 19-14-21, Muthamsettypalem, Battuvari Street, Tenali Town, Guntur District do hereby inform the general public

That, one Desaboina Appaiah, S/o Amaraiah, Rio. Mangalagiri purchased on 12-12-1951 vide Doc. No. 2376/1951 at SRO, Mangalagiri in Book 1, Volume No.965 pages 245 to 256 to an extent of Acs.4.18 cents bearing D.No. 184/1 located China Kakani Village, Mangalagiri Mandal, Guntur District from one Bitra Brahmanandam, S/o.Bitra Subbaiah of Mangalagiri Village.

The said Desaboina Appaiah executed an un-regd. Possessory agreement of sale to an extent of Acs.3.00 cents bearing D.No. 184/1 of China Kakani Village in favour of Kodali Venkateswarlu, who died intestate on 25-08-1970 leaving behind him, his son Kodali Koti Rama Murthy and his wife Kodali Vaidevamma pre-deceased him. The said Kodali Koti Rama Murthy died intestate on 16-01-2024 leaving behind him, his wife Naga Malleswaramma, sons Venkata Narasimha Rao, Ravindra Babu and Subba Rao and they got executed a Regd. Partition Deed on 02-07-2024 vide Doc. No.5068/2024 at SRO, Vatlur as A, B, C & D-Schedules. B-Schedule property fell to the share of Kodali Venkata Narasimha Rao to an extent of 2420 sq yards or 2023.36 sq. mts, of site and D-Schedule property fell to the share of Kodali Subba Rao to an extent of 1742.4 sq. yards or 1456.82 sq.mls of site bearing D.No.184/1B of China Kakani Village enjoying the same with absolute rights for which they obtained Property Confirmation Certificate dated 03-11-2025 issued by Tahsildar, Mangalagiri Mandal, Guntur District. The said Kodali Venkata Narasimha Rao and Kodali Subba Rao intending to avail loan or to stand as guarantors and stating that they are only the absolute owners of the notice mentioned schedule property got a clear, absolute, unencumbered, undisputed title possession and enjoyment over the schedule property and they have every rights and entitlements to assign, convey, grant and transfer all sorts of rights, title, possession and enjoyment.

If anyone has objections, claims, encumbrances like mortgages, charges, liens, leases, licenses, litigations, injunctions, kind of transactions, agreements, understandings etc., over the schedule properties, within 7 days from the date of publication either to us or to our clients, with the documentary evidence, failing which the notice mentioned schedule properties will be treated as objection-less and if anyone claims right, claim, objection after lapse of the due date will not be considered and the same will not bind our clients or the documents.

B-SCHEDULE OF PROPERTY BELONGING TO KODALI VENKATA NARASIMHA RAO COVERED UNDER Doc. No.5068/2024

Guntur District, Mangalagiri Sub-District, Mangalagiri Mandal, within Chinakakani Village Panchayat, as per Chinakakani Sub-Division D.No.184/1B an eastern extent of 2420 sq. yards of site out of 6582 sq. yards out of Acs.1.36 cents, is being bounded by:
Boundaries: East: C-Schedule property belongs to Kodali Ravindra Babu, South: Donka Road; West: Land belongs to Railways; North: Land belongs to others. Within these boundaries, an extent of Acs.0.50 cents or 2420 sq. yards of site or 2023.36 sq. mts., of site only.

D-SCHEDULE OF PROPERTY BELONGING TO KODALI SUBBA RAO COVERED UNDER Doc. No.5068/2024

Guntur District, Mangalagiri Sub-District, Mangalagiri Mandal, within Chinakakani Village Panchayat, as per Chinakakani Sub-Division D.No.184/1B an extent of 1742.4 sq. yards of site out of 6582 sq. yards out of Acs.1.36 cents, is being bounded by: Boundaries: East: Land belongs to others; South: Donka Road; West: Property in C-Schedule fell to the share of 3rd party of partition deed i.e., Kodali Ravindra Babu; North: Land belongs to others. Within these boundaries, an extent of Acs.0.36 cents or 1742.4 sq. yards of site or 1456.82 sq. mts., of site only.

G. JAGADEESA CHANDRA BABU, NELAKUDITI ANURADHA, ADVOCATES, GANGARAJU MANSION, DOOR NO.5-50-24A, 6/14 BRODIPET, GUNTUR-522 002. CELL NO: 94904 50566.

NOTICE
IN THE COURT OF THE V ADDL.DIST.JUDGE:: GUNTUR
M.V.O.P.NO.1172/2023

Between:
Shaik Abdul Rasheed.... Petitioner
And
K.R.Suresh Kumar & Others. ..... Respondents

To,
R-1: K.R.Suresh Kumar,S/o. K.V. Rama Krishnam,R/o. A sector Near National Cinemal Hall, Naharlagun, Arunachal Pradesh-791110,

పై నెంబరు ఒ.పి.లో 1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.24-11-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:24-11-2025

తోట శ్రీనివాస రావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
కన్నా వారి తోట 5వలైను, గుంటూరు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
గౌరవనీయులైన శ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి నెం..26/2025

Between:
మన్నేపల్లి వెంకట చిరంజీవి ....వాది
వర్సెస్
1) తిపాతి కృష్ణ మోహన్ మరియు ఇతరులు .....ప్రతివాదులు
10) చాగంటి యోగేశ్వరరావు S/o హనుమంతరావు, నివాసము దోర్ నెం. 1-14ఎ, పెరుమాళ్ళపల్లి గ్రామము, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా. ఆంధ్రప్రదేశ్
11) లగడపాటి గురునాథం S/o సుబ్బయ్య, నివాసము డోర్ నెం. 1-74-1, పెరుమాళ్ళపల్లి గ్రామము, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా. ఆంధ్రప్రదేశ్. ....రెస్పాండెంట్స్

సదరు పై నెంబరు దావాలోని పిటీషనరు తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించమని ఇందలి ప్రతివాదులపై ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ఐ.పి. దావాలో చూపిన ప్రతివాదులు కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది. 19-11-2025వ తేదీన ఉ॥10-30ని॥లకు హాజరై మీ అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోగలరు. లేని యెడల పరోక్షము నందు తీర్మానించబడును.

వాయిదా తేది.-19-11-2025

కె.సీతారామాంజనేయులు,
బి.గోపిరాజు
నరసరావుపేట, **వాది తరుపు న్యాయవాదులు**
ది.**12-11-2025** నరసరావుపేట.
సెల్ నెం.**9553611271**

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
E.P. No. 40/2023 in Dispute No. 05/2021

Between:
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd. Rep. by its Senior Manager, Market Centre, Guntur **...Decree Holder**
And
Mr. Gangineni Ashok Kumar **...Judgement Debtor-4**

పై నెంబరు ఇ.పి.లో డిక్రీహోల్డర్‌కు రావలసిన బాకీ నిమిత్తం Mr. Gangineni Ashok Kumar, S/o. G. Pulla Rao, JDr-4కి చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి **ది.28-11-2025** తేదిన పై కోర్టు ఉత్తర్వులమేరకు వేలం జరిపించుటకు ఉత్తర్వులు పొందియున్నారు. **ది.28-11-2025**న శ్రీ కోర్టువారి ఎదుట వేలంజరుగును. వేలంలో పాలొనదలచినవారు పై కోర్టు వారి యెదుట హాజరై వేలపు షరతులకు లోబడి పాల్గొనవచ్చునని ఇందు మూలముగా తెలియజేయడమైనది. Doc. No.4278/2017 dated:15-06-2017 SRO, Guntur.(సదరు స్థిరాస్థి 4వ JDR, PNB Housing Finance Ltd., Vijayawada వారికి Original Title Deeds Deposit చేసి లోను పొందియున్నారు. కావున సదరు లోనుకు లోబడి పాటలో పాల్గొనవలసి వున్నది.)

Schedule-B for Attachment : In the Total Extent of 800 sq.yrds, undivided unspecified an extent of 40sq.yds. in which Tejaswi Towers in which flat.No:101, in Ground floor with Double Bedroom flat at 2nd Line Sakuntala Nagar, inner Ring road, Gunter bounded by: **North:** Open space in between the above flat and 102, **South:** open to Sky. **East:**Common corridor,**West:**Open to Sky. within the above boundaries an extent of 40sq.Yrds or 1100sq.feets Double Bedroom flat, doors, doorways, furniture and fixtures Bathroom, letrin, Electricity. Deposit, wiring, common corridor, car parking, Common Borewell, common water connection, common Stair cases, common Lift, Common terrace and all easementary rights.

D.H.R. Value : Rs.25,00,000/-
Amin Value : Rs. 35,00,000/-
Market Value : Rs. 23,30,000/-
వేలం తేది:**28-11-2025**

ఫర్‌దర్ హియరింగ్ : **05-12-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

Smt. D.S.K. KUMARI, Mr. K. SRINIVAS
Mr. K. SEETHA RAMAIAH, Advocates for D.Hr.,
1/5 Brodipet, Guntur.
Mobile No's : 9603911172, 9985462688, 9989032808

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు నరసరావుపేట
I.A No; 97/2025 in Creditor
I.P.NO. 14/2019

Between:
The Official Receiver, Guntur... Petitioner
AND
1) Garlapati Madhusudana Rao & 7 Others .... Respondents

To,
R1) Garlapati Madhusudana Rao, S/o Rama Subba Rao, Hindu, aged about 46 years, Business, Sai Oil and Dall Mill, Door No. 29-806/1, Kothapet, Vinukonda Town and Mandal, Guntur District, JCJC, Narasaraopet.

పై నెంబరు ఐపిలో ఇందలి పిటిషనర్ The Official Receiver, Guntur వారు మీపై పైకోర్టు నందు ఐ.ఎ.నెం.97/2025 గా పిటిషన్ దాఖలు చేసినారు. సదరు పిటిషన్ లో శ్రీ పైకోర్టు వారి నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు శ్రీ పై కోర్టు వారి ఆదేశాల మేరకు మీ నోటీసు నిమిత్తం ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. వాయిదా ది.25-11-2025 అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుములంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా ది. 25-11-2025 **ఇట్లు.**

వై. సురేష్ బాబు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

SUIT SUMMONS
IN THE COURT OF THE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S.No.222/2024 AND I.A.No.300/2024

Between:
Mudili Dhanalakshmi .. Plaintiff(Petitioner)
And
Shaik Galib Bude& Another ...Defendants(Respondents)

To,
D-1(R-1): Shaik Galib Bude, S/o. Chinna Babu, R/o. Yalavarthipadu Post, Sattenapalli Mandal, Palnadu Dist.,

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది మరియు ఐ.ఎ.నెం.300/2024 పిటీషనులో1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు/ నోటీసులు పంపించినను ముట్టనందున మీకు సమన్లు/నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.02-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:02-12-2025

కల్లూరి హరిబాబు,
వాది/ పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

దావా నోటీసు
మహారాజశ్రీ గుంటూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ ఎక్సైజ్ వారి కోర్టులో
ఓ.యస్.నెం.437/2024 మరియు
ఐ.ఎ.నెం.262/2024

బిట్వీన్:
తోటకూర ప్రణయ్ రామ్ ,మైనరు అయినందున గార్డియన్ తల్లి తోటకూర అనూషఏకంటా అనూష .... వాది (పిటీషనరు)
మరియు
తోటకూర శంభులింగం వగైరా ... ప్రతివాదులు (రెస్పాండెంట్లు)

టు,
D-2 (R-2): తోటకూర హరిగోపాల్ తండ్రి.శంభులింగం, నివాసం డోర్ నెం.3-14/ఎ, కారంపూడిపాడు గ్రామం,ముట్లూరు పోస్టు, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522212

పై నెంబరు దావాలో2వ ప్రతివాది మరియు ఐ.ఎ.నెం.262/2024 ఇన్ ఓ.యస్.నెం.437/2024 పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు/నోటీసులు ఎన్నిసార్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు /నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:18-11-2025నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును . లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:18-11-2025

చాగంటి నరసింహా రెడ్డి,
పసుపులేటి శ్రీనివాస రావు,
వాది(పిటీషనరు) తరపు అడ్వకేట్స్,
5వలైను కన్నావారితోట,గుంటూరు.

IN THE COURT OF PRINCIPAL DISTRICT JUDGE : GUNTUR
Tr. O.P. No. 1142/2022

Between :
Kallagatla Suseela .... Petitioner
Vs
R1 : మద్దాల మోషే S/o పేతురు
R2 : మద్దాల యోహాను S/o పేతురు
R3 : మద్దాల యేసుపాదం S/o పేతురు
R4 : మద్దాల విజయమ్మ W/o రాజారావు
R1 to R4 are R/o ములుకుదురు గ్రామం, పొన్నూరు మండలం .... Respondents

పై నెంబరు గల పిటీషనులో గల పిటీషనరు రెస్పాండెంట్స్ అయిన మీ నలుగురిపై పిటీషను దాఖలు చేసివున్నారు. సదరు పిటీషనులో మీకు పలు పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు తమకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలెనని ఆర్డరు వేసి ది. 18-11-2025వ తేదీనకు వాయిదా వేసినారు. కావున సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు గానీ, మీ తరఫు న్యాయవాది గారు గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను తెలుపగలరు. లేనియెడల శ్రీ కోర్టువారు తమ పరోక్షమున విచారించి తీర్మానించెదరు. తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 18-11-2025

ఇట్లు
పులిపాక రఘురాం,
యం.బాలసుందరి,
అడ్వకేట్స్, బాపట్ల / గుంటూరు

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE, SENIOR DIVISION AT VIZIANAGARAM
I. P. 14 / 2025

Between :
1. Chitrada Venkata Harish Kumar S/o Late Murali Rao, aged 38 years, Hindu, residing at D. No: 20-15-231, Stadium colony, Near Ome Mandiram, Vizianagaram Town & District.
2. Chitrada Siva Vara Prasad, S/o Late Murali Rao, aged 36 years, do ...Petitioners

And :
Damarla Veeraswamy and 11 others ....Respondents

Respondents:-
1. Damarla Veeraswamy, S/o late Pakeeru, aged 50 years, Business, residing at 4th line, Kupparao Colony, Mangalagiri, Guntur District.
2. Munagala Chaitanaya S/o Siva Nageswara Rao, aged 23 years, Hindu, Business, rest do. Phone: 9848498871.
3. Pudi Immanuel S/o Ramesh, Hindu, aged 23 years, Business, residing at Nandipati Jeevaratnam street, Chittinagar, Vijayawada, Krishna District,
4. Annapureddy Satish Reddy S/o Vnkata Reddy, at Sharab Bazar, Damerla Pakeeru complex, near Ramamandir, Opp Chandana Hall mark, Mangalagiri, Guntur District.
5. Ande Raveendra S/o Not known, aged 45 years, at Ravindra ParvathiNilayam, 1st line, Near Baptist Church, Vadlapudi center, Mangalagiri, Guntur District.
6. Putchala Venkarteswara Rao S/o Gangadhara Rao, aged 53 years, Business, residing at Chinna Raamaalayam, Bhargava Peta, old Mangalagiri, Guntur District,
7. Tella Malleswara Rao, S/o Nageswaraarao, aged 35 years, business, Near LDJ jewellers, Sharab Bazaar, Mangalagiri, Guntur District.
8. Smt; Aakuraathi Suseela W/o late Chandrasekhara Rao, aged 55 years, Near Ramesh heights, Gopireddy Bazar, Ganapathinagar, Mangalagiri, Guntur dt.
9. Munagala Koti, S/o, RanagaRao, aged 28 years, business, Jaggarao Complex Near LDJ jewellers, Sharab Bazaar, Mangalagiri, Guntur District.
10. Yamini Umanagaraju, S/o Srinu, aged 33 years, Hindu, business, residing at Near G.R School Centre, old Mangalagiri, Guntur District PIN-522503,
11. Bandhepurapu Vijay Kumar, S/o Ramasuri, aged 30 years, Private employee, Rajeevnagar Colony, Near Ambedkar statue, Ring Road area, Vizianagaram
12. Smt: Chitrada Kamakshi W/o late Chandrasekhar, aged 45 years, House wife, at 2nd lane, Paul Nagar, cantonment, Vizianagaram.

PUBLIC LEGAL NOTICE

Please take notice that the petitioner in the above I.P. filed before the above Senior Civil Judge, Vizianagaram the above matter is stands posted to **17-11-2025** for appearance of the respondents here above. You should appear in person or through an advocate at 10-30 AM on the above said date in the above court.

If you fail to appear on the said date the Honourable Court will take appropriate decision against you.

A. HARISH
R. RAMAKRISHNA
Advocates, Vizianagaram
Ph. 9494333319, 9490682844.

రైతులు, కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారమివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని

ఇటీవల సంభవించిన భారీ తుపాను కారణంగా నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. మంగళవారం నంబూరులో జరిగిన పార్టీ సభ్యుల విస్తృత సమావేశం నాయకులు ఎస్.కె మహబూబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతు జిల్లాలో తుపాను కారణంగా వరి, పత్తి, మినుము, మిర్చి, పసుపు కూరగాయ పంటలు దెబ్బ తిన్నాయని, వరికి ఎకరనికి రూ.30 వేలు, ప్రత్తికి రూ.30 వేలు, మిరపకు రూ.40వేలు, ఇప్పటికే ఖర్చు చేశారని తెలిపారు. భారీ వర్షాల వల్ల వరి, రెండు సార్లు వెద పెట్టాల్సివచ్చిందని, కౌలు రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉందన్నారు. సత్వరమే కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు 33శాతం పాడైన పంటకు నష్టం జరిగితేనే నష్టపరిహారం వర్తిస్తుందని నిర్ణయించడం అన్యాయమన్నారు. ఎంత నష్టం జరిగితే ఆ మేరకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కేంద్ర బృందం పర్యటిస్తున్న సందర్భంగా నష్టాన్ని తక్కువచేసి పరిమితం చేసి చూపటం సరికాదన్నారు. అన్నదాత సుఖీభవ పథకం పొలం యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు వర్తింపజేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రుణాలు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పెదకాకాని మండలంలో తుపాన్ ముంపుకు సుమారు 100 ఎకరాలు పంట దెబ్బతిన్నదని రైతులను వెంటనే ఆదుకోవాలని, మండలంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నంబూరు గ్రామ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, నాయకులు సింహాద్రి, వెంకటరెడ్డి,ఆదాం తదితరులు పాల్గొన్నారు.

ఎరియర్స్ చెల్లించాలని 8వ రోజుకు ఎయిమ్స్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్ కార్మికులకు వెంటనే కాంట్రాక్టర్ ఏరియర్స్ చెల్లించాలని సిపిఎం రాజధాని కమిటీ కార్యదర్శి ఎం రవి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ కార్మికులకు ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి ఎయిమ్స్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద కొనసాగుతున్న నిరసన కార్యక్రమం మంగళవారంతో ఎనిమిదో రోజు చేరింది. ఈ సందర్భంగా మద్దతు తెలిపిన రవి మాట్లాడుతూ ఎయిమ్స్ కార్మికులకు లేబర్ కోర్టు ఆదేశాల మేరకు ఏజెన్సీ నిర్వాహకులు చెల్లించాల్సిన ఏరియర్స్ చెల్లించడం లేదని



విమర్శించారు. ఎయిమ్స్ అధికారులు వెంటనే కలగజేసుకొని ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ యూనియన్ నాయకులు కే బుజ్జిబాబు, ఏ రవి, కే సతీష్, కే రవి, కే రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మస్తాన్‌వలి, కాంగ్రెస్ నాయకులు

ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారతరత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ 'దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్ అని తెలిపారు. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారని, దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా ఎన్నో సేవలు అందించారని తెలిపారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారని చెప్పారు. అజాద్ స్ఫూర్తితో విద్యారంగంలో సంస్కరణలు వచ్చాయన్నారు. మైనారిటీల సంక్షేమానికి రూపొందించిన అనేక పథకాలు ఆజాద్ స్ఫూర్తితో వచ్చినవేనని తెలిపారు.

లారీ పైనుంచి పడి కూలీ మృతి

ప్రజాశక్తి - తెనాలి

ప్రమాదవశాత్తు లారీపై నుంచి జారిపడి కూలీ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కోపల్లె, గుడివాడ గ్రామాల నుండి అరటి గెలల లోడుతో ఉన్న లారీ పై కొందరు కూలీలు అన్ లోడింగ్ చేసేందుకు కూర్చున్నారు. లారీ తెనాలి వెళు తుండగా అంగలకుదురు, జేఎంజే కళాశాల మధ్యకు రాగా లారీ పైన ఉన్న కోపల్లెకు చెందిన కె వెంకయ్య(43) లారీ పై నుండి పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు పంపారు. అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం మతి చెందాడు. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

గ్రామీణ రోడ్లకు రూ. 358.82 కోట్లు : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో దెబ్బతిన్న గ్రామీణ రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.358.72 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్టు కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం గుంటూరులో ఆయన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు అనుమతి పత్రం అందించారు. డీ.ఓ. లేఖ రూపంలో అందజేశారని పెమ్మసాని తెలిపారు. రూ. 358.82 కోట్ల వ్యయంతో 97 గ్రామీణ రహదారులు, 33 వంతెనల నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తున్నట్లుగా ప్రకటించారు. ప్రత్యేకంగా బలహీన గిరిజన వర్గాల నివాస ప్రాంతాల్లో రహదారి సదుపాయాల కోసం ఈ నిధులు వెచ్చించాలన్నారు. నిధులు మంజూరు పత్రాల జారీ తేదీ నుండి 7 రోజుల్లో టెండర్ ప్రక్రియను పూర్తి చేయడం, మరియు 2025-26 నాటికి పనులన్నీ పూర్తిచేయడం లక్ష్యంగా నిర్ణయించారని కేంద్ర మంత్రి పెమ్మసాని తెలిపారు.

అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి - పొన్నూరు

సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసినఘనత మౌలానా అబుల్ కలాం కి చెందుతుందని పలువురు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం పొన్నూరు పట్టణ అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ మక్బుల్ బేగ్, అంజుమన్ ప్యానెల్ కమిటీ సభ్యులు మరియు పొన్నూరు పట్టణ అంజుమన్ లైఫ్ మెంబర్లు, ముస్లిం నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఆర్ఒ ఖాజావలి


మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె.ఖాజావలి, మైనార్టీ నాయకులు పాల్గొని అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా స్వతంత్ర్య భారత దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి సుబ్బరత్నమ్మ, సిబ్బంది పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలు అందించారన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య నాయకులలో ఒకరని, అతను ప్రఖ్యాత పండితుడు, కవి అన్నారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీలక్ష్మి, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.



అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సుబ్బరత్నమ్మ, తదితరులు

అమరావతిని ఉపాధి కేంద్రంగా నిర్మించాలి

పజాశక్తి - తుళ్లూరు

ఉపాధి నెలకొల్పే కేంద్రంగా రాజధాని అమరావతి నిర్మాణం జరగాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు అన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో ప్రజా సంఘాల కార్యాలయంలో మంగళవారం సిఐటియు రాజధాని డివిజన్ 4వ మహాసభ డివిజన్ అధ్యక్షులు ఎం రవి అధ్యక్షతననిర్వహించారు. సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో వ్యవసాయ పనులు లేని కారణంగా భవిష్యత్తులో జరిగే నిర్మాణాలు, ఇతర అన్ని అంశాలలో ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చేలా రాజధాని నిర్మాణం చేపట్టాలని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో రాజధాని ప్రాంతంలో పారిశుధ్య కార్మికులు, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం, ఆటో, రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున వివిధ రకాల పోరాటాలు నిర్వహించారన్నారు. ఉపాధి, వేతన పెంపు కోసం, రాజధాని సామాజిక పెన్షన్ పునర్ధరణ కోసం చేసిన పోరాటం జిల్లాలో వివిధ రంగాల కార్మికులను ఉత్సాహపరిచిందన్నారు. సమస్యల పరిష్కారంకు పోరాటం తప్ప మరో మార్గం లేదని కార్మికులు నిరూపించారన్నారు. రానున్న కాలంలో కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున



మాట్లాడుతున్న బి.లక్ష్మణరావు

కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న 18వ అఖిలభారత మహాసభల జయప్రదం కోసం కృషి చేయాలని లక్ష్మణరావు పిలుపునిచ్చారు. రాజధాని అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి,ఎం భాగ్యరాజు మాట్లాడుతూ,రాజధాని ప్రాంతంను ఉద్యమ కేంద్రంగా కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని, జీతాలు పెంపుదల మాత్రమే కాకుండా ఇతర అన్ని రకాల సమస్యలపై కార్మిక వర్గం కోసం సిఐటియు పోరాడుతుందన్నారు. ఏడు నెలల పెండింగ్ జీతాల కోసం వెరవకుండా పోరాడిన చరిత్ర సిఐటియు కుందన్నారు.రాజధాని సామాజిక పెన్షన్ కోసం దశలవారీగా ఆందోళన చేసి సాధించుకున్న ఘనత కార్మిక



సభకు హాజరైన కార్మికులు

వర్గానికి, సిఐటియుకి ఉందన్నారు. భవిష్యత్తులో నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు,వలస కార్మికుల సమస్యలపై పెద్ద ఎత్తున కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

26 మందితో నూతన కమిటీ ఎన్నిక

కన్వీనర్‌గా ఎం భాగ్యరాజ్ కో- కన్వీనర్ గా ఎం రవి ఎన్నికయ్యారు. వీరితోపాటు కమిటీ సభ్యులుగా సుశీల, సుఖవేణి, గ్రేసు, యేసు దయమ్మ, భూలక్ష్మి, దుర్గా, నరేష్, లక్ష్మణ, చంటి, అన్నామని, లక్ష్మీ, సునీత, కరిమూన్, ఆదంషఫీ, అరుణతో పాటుగా మొత్తం 26 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. రాజధాని నిర్మాణంలో స్థానికులకు ఉపాధి కల్పించాలని, అసెంబ్లీ,హైకోర్టు, సచివాలయ పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని,స్కీం వర్కర్లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు పలు తీర్మానాలను ఆమోదించారు.

అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో అనధికారిక నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు మంగళవారం పాత గుంటూరు, పెద్దపలకలూరు, గోరంట్ల, హిమనీ నగర్, రెడ్డిపాలెం, బ్రాడీపేట ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా సిటి ప్లానర్ మాట్లాడుతూ బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ జీవో ప్రకారం 2025 ఆగస్టు 30 తర్వాత నగరపాలక సంస్థ పరిధిలో అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా నిర్మాణం చేసిన కట్టడాలను తొలగిస్తున్నారన్నారు. జిఎంసి పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఈ డ్రైవ్ ప్రతిరోజు జరుగుతుందని, నిర్దేశిత అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టాలని, లేనిపక్షంలో తాము కూల్చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా అనధికార, ప్లాన్ కి విరుద్ధంగా చేస్తున్న నిర్మాణాలను గుర్తించామని తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ రేణుక

పాఠశాలల్లో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని కెవిఆర్ఎస్ హైస్కూల్, ఎల్ఎంపి హైస్కూల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక సందర్శించి, ఎస్ఎ-1 పరీక్షను పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు కలిసికట్టుగా శ్రమించాలని అన్నారు. దానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులను ఎ,బి,సి,డి గ్రేడులుగా విభజించి సి, డి గ్రేడుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారికి కనీసం స్టడీ మెటీరియల్ ద్వారా శిక్షణ ఇవ్వాలని డిఇఒ సూచించారు. ఎల్ఎంపి పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో బల్లి పడిందని ఫిర్యాదు రావటంతో డిఇఒ ప్రత్యక్షంగా పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నిర్వహణలో ఎటువంటి లోపం లేదని, పరిసరాలు కూడా చాలా చక్కగా ఉన్నాయని, పాఠశాలలోని విద్యార్థులందరినీ అడిగి విషయం తెలుసుకోవడం జరిగిందని, ఎవరు ఎటువంటి ఫిర్యాదు చేయలేదన్నారు. బీసీ హాస్టల్‌కి చెందిన ఒక విద్యార్థి గత వారం రోజుల నుండి కడుపు నొప్పితో బాధపడుతున్న విషయం తమ దృష్టికి రావడంతో వెంటనే సంబంధిత హాస్టల్ అధికారులను పిలిపించి ఆసుపత్రిలో చికిత్స అందించే విధంగా ఆదేశించామన్నారు.

యువతకు స్ఫూర్తిదాయకులు పికెఎస్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఒకే ఏడాదిలో మూడుసార్లు చోటు సంపాది ంచుకున్న పూసపాటి కృష్ణ సూర్యకుమార్ యువతకు స్ఫూర్తి అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. 73 ఏళ్ల కృష్ణ సూర్యకుమార్ 700 మంది తెలుగు ఉపాధ్యా యులకు వాట్సాప్ ద్వారా పద్య రచనలో ఆన్‌లైన్ శిక్షణ అందించటమే కాకుండా ఎంఎస్ ఎక్సెల్ షీట్ ద్వారా పది లక్షల 48వేల 575 గడులను కేవలం గంట వ్యవధిలో పూర్తి చేయటం అభినం దనీయం అన్నారు. ఈ సందర్భంగా బ్రాడీపేట లోని సూర్యకుమార్ స్వగృహం లో ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. కృష్ణ సూర్య కుమార్ 700 మంది తెలుగు ఉపాధ్యా యులకు వాట్సప్ గ్రూపు ద్వారా పద్య రచనలో ఆన్లైన్ శిక్షణ అందిం చడమే కాకుండా ఎమ్మెస్ ఎక్సెల్ షీట్ ద్వారా పది లక్షల 48వేల 575 గడులను కేవలం గంట వ్యవధిలో పూర్తిచేయటం, ఎక్సెల్ కంప్యూటర్ గణితంలో మ్యాజిక్ స్క్వేర్ ద్వారా 1 ఇంటు 1తో మొదలై 159 ఇంటు 159 వరకూ నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసి ఒకే ఏడాదిలో మూడుసార్లు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సూర్యకుమార్, నాగమణి దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు ఉద్యోగిగా రిటైర్డ్ అయిన తర్వాత తెలుగు భాషపై ప్రేమతో 700 మంది వాట్సప్ గ్రూప్ ద్వారా తెలుగు ఉపా ధ్యాయు లకు పద్యర చన చందస్సు పూర్వకంగా శిక్షణ అందించడంతో పాటు ఎక్సెల్ కంప్యూటర్ ద్వారా గణిత శాస్త్రంలో అనేక ప్రయోగాలు చేస్తు న్నట్లు చెప్పారు. కార్య క్రమంలో ప్రజాలోచన వేదిక అధ్యక్షులు మేదూరి రాజేంద్ర ప్రసాద్, నార్నేచంటి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సూర్యకుమార్ దంపతుల్ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

రాజధానిలో స్టార్ హోటల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-తుళ్లూరు

తుళ్లూరు మండలం శాఖమూరు గ్రామంలో నిర్మించిన దసపల్లా 4-స్టార్ హోటల్ శంకుస్థాపన పనులు సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ రూ. 200 కోట్ల పెట్టుబడితో నిర్మించారు. ప్రత్యక్షంగా 400 మందికి ఉద్యోగావ కాశాలు దక్కనున్నాయి. ఈ కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి కాటా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ దసపల్లా గ్రూప్ ఆఫ్ హోటల్స్ ఛైర్మన్ మండవ రాఘవేంద్రరావు, టూరిజం ప్రాంతీయ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో టూరిజం రంగానికి కొత్త మైలురాయిని స్థాపించిందని ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ తెలిపారు. భవిష్యత్తులో హోటల్ అందించే అధిక నాణ్యతా సేవలు, ఆధునిక సౌకర్యాలు విశిష్ట ఆతిథ్య విధానం ప్రాంతీయ అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగలవన్నారు. ముఖ్యంగా ఈ హోటల్ ద్వారా స్థానిక ఆర్థికాభివృద్ధికి, కొత్త ఉద్యోగావకాశాలకు, మరియు పర్యాటక రంగంలో పెట్టుబడులకు దోహదం కలిగే అవకాశం ఉందన్నారు.



నడికుడిలో పరిశ్రమల పార్కుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దాచేపల్లి మండలం నడికుడి గ్రామంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎపిఐఐసి ఫేజ్ 2కు సంబంధించిన పరిశ్రమలకు సిఎం చంద్రబాబు నాయుడు ఆన్‌లైన్‌లో కనిగిరి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. శాసన సభ్యులు యరపతినేని శ్రీని వాసరావు, గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ, దాచేపల్లి తహశీల్దార్ జి. శ్రీనివాస్, ఏ.పి.ఐ.ఐ.సి సర్వేయర్ పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎం.పి.డి.ఓ దాచేపల్లి, గ్రామ రెవెన్యూ అధికారులు మండల నాయకులు, ప్రజలు హాజరయ్యారు. ఇక్కడ ఎపిఐఐసి వారి కి చెందిన య 2. 91 ఎకరాల్లో 36 చిన్న తరహా పరిశ్రమలకు రూ.15 కోట్ల నిధులతో పరిశ్రమలను నిర్మాణం చేయనున్నారు. ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున కేటాయించారు.

చరిత్రకారులు సయ్యద్ నశీర్‌కు పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి



ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ కు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ ప్రకటించిన జీవిత సాఫల్య పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రి విజయవాడలో అందజేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా ఏర్పాటైన " అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవ" సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పురస్కారం అవార్డు గ్రహీతలకు అందజేశారు. నశీర్ అహమ్మద్ ను రూ. 25,000 నగదు, జ్ఞాపికతో ముఖ్య మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 2014 లో నశీర్ వెలువరించిన "చరితార్దులు" ఆల్బం ను ముఖ్యమంత్రికి అందేశారు. ఈ గ్రంథంలో 155 మంది ముస్లిం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు, వారి వివరాలను ఆంగ్లం తెలుగు భాషల్లో పొందుపర్చిన వైనాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ గ్రంథంపై ఆసక్తి చూపిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నశీర్ నుండి మరిన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

డ్రైయిన్లు, రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, నాణ్యత లేకుంటే బిల్లుల చెల్లింపు నిలిపి వేయడంతోపాటు, పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ పట్టాభిపురం, స్తంభాల గరువు, లక్ష్మీపురం తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు ప్రమాణాలు పాటిస్తూ చేపట్టాలని, పనులను ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే ఎమినిటి కార్యదర్శి, ఎఈలదే భాధ్యత వహించాలన్నారు. ఏఈల వారీగా టెండర్ పొంది పనులు ప్రారంభించని వాటి వివరాలు ఇవ్వాలని, వాటికి సంబంధించిన కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి, రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సిసి డ్రైన్, రోడ్లను క్యూరింగ్ సక్రమంగా చేయాలన్నారు. అనంతరం లక్ష్మీపురంలో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన భవనాన్ని పరిశీలించి, కొలతలు తనిఖీ చేసి, నిర్దేశిత ప్లాన్ మేరకు నిర్మాణాలు చేయాలని, ర్యాంప్‌లు రోడ్ల మీదకు రాకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



పట్టాభిపురంలో పర్యటిస్తున్న కమిషనర్

డ్రగ్స్ వద్దని చల్లావారిపాలెంలో ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

టిజెపిఎస్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో చల్లావారిపాలెంలో కొనసాగుతున్న వారం రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం మత్తు పదార్థాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగల్ డిపార్ట్మెంట్ నుండి సబ్ ఇన్స్పెక్టర్ కె.సునీల్‌బాబు హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాలు మానవుని శరీరాన్ని విషతుల్యం చేస్తాయని, ఆల్కహాల్, గంజాయి, కొకైన్, పొగాకు, తంబాకు వంటి వలన మానవుడు తనలోని మనిషితత్వం మరచి, రాక్షసుడిగా మారతాడని, ఆ క్షణంలో సాటి మనుషులతో క్రూరంగా ప్రవర్తిస్తాడని చెప్పారు. అంతే కాకుండా కుటుంబ సంబంధాలను కలుషితం చేసి నేరస్తుడుగా మారతాడని అన్నారు. యువత వీటికి దూరంగా ఉండటమే కాకుండా సమాజంలో ప్రజలకు మత్తు పదార్థాలు వాడడం వలన జరిగే నష్టాలు గురుంచి అవగాహనా కల్పించాలని తెలిపారు. స్టెప్ యూత్ ఆఫీసర్ బి.రాధిక మాట్లాడుతూ చిన్నచిన్న పిల్లలు కూడా మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, తద్వారా భవిష్యత్తు అంధకారం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎ.సాంబశివరావు, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జె.వి సుధీర్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నరేష్, మస్తాన్, నందిని, ఐశ్వర్య, సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు